

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శనివారం
08-3-2025
పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




## 'రెడ్నం'కు అమ్ముడుపోయిన 'గ్రేటర్'

- డ్రెయినేజీపై ఫుట్‌పాత్ కాకుండా అదనపు హంగులు
- పార్కింగ్ కోసం భారీగా స్థలం అప్పగింత
- ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నా పట్టించుకోని ప్రాజెక్టు అధికారులు
- పాత జ్కెలు రోడ్డులో కుచించుకపోయిన ప్రధాన రహదారి
- ఏడీబీ నిధులతో చేపట్టిన ఫుట్‌పాత్ ఏర్పాటులో అవినీతి వాటం!
- పార్కింగ్ కోసం 'యాజమాని'కి తొత్తులుగా మారిన ఇంజినీర్లు
- పాత డ్రెయిన్ పక్కనుంచి ఫుట్‌పాత్‌ను నిర్మించి..ఆ ఫుట్‌పాత్ కింద మరో డ్రెయిన్‌కు మేకప్
- రోడ్డు స్థలంతో పాటు ఫుట్‌పాత్, డ్రెయిన్ నిర్మాణానికి రూ.లక్షలు వృథా

(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రధాన రహదారి అది. ఆ రహదారికి నలుగువైపులా ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు నిత్యం శ్రమ పడాల్సిందే. అటువంటి రద్దీగా ఉండే ఆ ప్రధాన రహదారి ఫ్రీ లెఫ్ట్‌ను 'రెడ్నం' భవనానికి 'గ్రేటర్'

..మిగతా 2లో



## గ్రేటర్ ఇంజినీరింగ్‌లో
# రారాజు..



- పర్సంటేజిలిస్తేనే అభివృద్ధి పనుల బిల్లులకు ఆమోదం
- డీవియేషన్ పేరిట అడ్డగోలుగా వసూళ్ళు
- 'పెద్ద పండగ'కు టార్గెట్లు
- మీడియా పేరిటా వసూళ్లు?



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగంలో 'బాస్' బరి తెగించారు. పెద్ద పండగ పేరు చెప్పి జేబులు నింపుకొన్నారు. మీడియా పేరిట ఆయనకిందున్న వివిధ విభాగాలకు టార్గెట్లు పెట్టి మరీ వసూళ్లకు పాల్పడ్డారని తెలిసింది. వాస్తవానికి సంక్రాంతి పండగొస్తే అధికారులకు పండగే. జీవీఎంసీ కమిషనర్ బదిలీపై వెళ్లిపోవడంతో జిల్లా కలెక్టర్‌కే పగ్గాలప్పగించారు. ఆయన ఓ వైపు కలెక్టరేట్ పనులు చూస్తుండడంతో జీవీఎంసీపై పైపైనే బాధ్యతలు చూస్తున్నారు. దీంతో ఇక్కడి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కిందిస్థాయి సిబ్బందిని విభాగాధిపతులు వేధించుకుతింటున్నారు. పోస్టింగ్ కావాలంటే రేటు కట్టేశారు. దీంతో వసూలు 'రాజా' రంగంలోకి దిగిపోయారు. గతంలో మరెన్నడూ లేనంతగా చేతికి పని చెప్పేశారు. అంతర్గత బదిలీలు కావాలంటే ఆయన చేతులు తడపట్టాల్సిందే. చేయి తడిపితే పని అయిపోయినట్టే. మంచి పోస్టింగ్ అయితే మరింత అన్నట్టుంది ఇక్కడి వ్యవహారం. గతంలో మరెన్నడూ లేనంతగా అధికారులొచ్చి పోతున్నా ఇప్పుడున్న బాస్ అంతగా మరెవరూ రెచ్చిపోవడం లేదని సిబ్బందే చెబుతున్నారు.

..మిగతా 2లో



## రుణాలిచ్చారు...
# మరి యూనిట్లు ఎక్కడ..!

- ఎవరి అండతో రూ. కోట్ల రుణాలు మంజూరు
- తిరిగి కట్టిందెంత...టాప్ అప్ చేసిందెంత
- అంతిమంగా లబ్దిదారులు ఎవరు
- ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పట్టని అధికార గణం

విశాఖపట్నం, మార్చి 7, మేజర్‌న్యూస్ :

రుణం మంజూరు చేయాలంటే సవాలక్ష షుత్యరిటీలుంటాయి. అన్ని అర్హతలున్నా...ఏదో మెలిక పెట్టి మరీ ఆ రుణాన్ని ఆపేస్తారు. నచ్చిన వారికి కాకపోతే...ఇతరులకు ఇచ్చేటంతటి దాన ప్రభువులు కారు మన బ్యాంకు ఉద్యోగులు. ఏదో సాకు చెప్పి మరీ ఆఖర్లో అయినా ఆ రుణ దస్త్రాన్ని ఆపేస్తారు. కానీ వాళ్ల అనుయాయులో...బంధువులో...ఆమ్యామ్యాలు అందించే వారో అయితే ఎలాంటి షుత్యరిటీలు గానీ...యూనిట్లు గానీ అక్కర్లేదు. అలాంటి బ్యాంకు..ఎక్కడుందనేగా మీ అనుమానం..అందుకు అక్కడికే వెళదాం...ఆ బ్రాంచిలో ఏం జరిగిందో చూద్దాం...

..మిగతా 2లో

## అసెంబ్లీలో పలు విషయాలపై
# మాట్లాడిన కొణతాల

### తోటి సభ్యులకు రాష్ట్రంలో అనేక విషయాలపై తెలుపుతూ సాగిన ప్రసంగానికి హర్షద్వనాలు

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 7 ,మేజర్ న్యూస్:



అసెంబ్లీలో తన రాజకీయ అనుభవంతో రాష్ట్రంలో అమలు జరుగుతున్న కార్యక్రమాల పైన రాబోయే రోజుల్లో చేయాల్సిన కార్యక్రమాలు పైన పూర్తి విశ్లేషణతో మాట్లాడిన మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణను పలువురు అభినందించారు.

..మిగతా 2లో

## జీవీఎంసీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలి - జీవీఎంసీ యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పిఎం సత్యవేణి




విశాఖపట్నం మార్చి 7, మేజర్ న్యూస్:

మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని జీవీఎంసీ యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీఎం.సత్యవేణి పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ సర్వీసెస్ ( జెమ్స్) వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ మహిళా అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. జీవీఎంసీలో

..మిగతా 2లో




# జనఔషది ద్వారా అతితక్కువ ధరకే మందులు

### వినియోగించుకోవాలని కలెక్టర్, ఎంపి పిలుపు

విజయనగరం బ్యూరో, మార్చి 07 , మేజర్ న్యూస్ :

జన ఔషది ద్వారా కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ధరకే మందులను అందిస్తోందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. 7వ జన ఔషది దినోత్సవాన్ని పట్టణంలోని డిసిఎంఎస్ జన ఔషది మందుల దుఖాణం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంబేద్కర్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మందులషాపును సందర్శించి కొనుగోలు చేశారు. మందుల ధరలను ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎంపి కలిశెట్టి మాట్లాడుతూ, అతి తక్కువ ధరకే పేదలకు మందులను అందించేందుకు జన ఔషది విక్రయ శాలలను ప్రధాని మోది ప్రారంభించారని చెప్పారు. ఇతర మందుల షాపుల్లోని ధరలతో పోలిస్తే, జన ఔషది షాపుల్లో

..మిగతా 2లో



## ఆనందపురం మండలంలో
# జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

- గొట్టిపల్లి గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ పరిశీలన, అధికారులకు దిశానిర్దేశం
- రైతులతో మాటామంతీ... గ్రామ సచివాలయం, పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ

ఆనందపురం మార్చి 7, మేజర్ న్యూస్



జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం ఆనందపురం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. గొట్టిపల్లిలో శుక్రవారం పర్యటించిన ఆయన అక్కడ జరుగుతున్న రీ-సర్వే, ఈ-పంట ప్రక్రియలను పరిశీలించారు. రీ-సర్వే ప్రక్రియను పరిశీలించి అక్కడ అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. డ్రోన్, రోవర్ ద్వారా రీసర్వే జరిగిన తీరును సునిశితంగా పరిశీలించారు. సర్వే పూర్తి అయిన తర్వాత గ్రామసభ నిర్వహించాలని, పూర్తి వివరాలను రైతుల ముందు ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతుల వినతులను, ఇతర అంశాలను



..మిగతా 2లో

## రావాడ ఒట్టి గడ్డ రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్ శ్యాం ప్రసాద్

గుమ్మలక్ష్మీపురం/ జిఎం వలస, మార్చి 8:(మేజర్ న్యూస్).

మండలంలోని రావాడ రామభద్రా పురం రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులతో కలసి శు క్రవారం పరిశీలించారు. రిజర్వాయర్లు పరిధిలోని విస్తీర్ణం, ఆయకట్టుకు అందుతున్నా సాగునీరు వివంాలను అడిగితెలుసుకున్నారు. 17 వేల ఎకరాల ఆయకట్టుకు కుడికాలువ ద్వారా 12 వేలు, ఎడమ కాలువ క్రింద 5 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని జలవనరుల శాఖ కార్య నిర్వాహక



..మిగతా 2లో



## మహిళా సాధికారతే లక్ష్యంగా
# ఉచిత టైలరింగ్ శిక్షణ

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, మార్చి 07, మేజర్ న్యూస్:



జిల్లాలోని వెనుకబడిన తరగతుల మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణను జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లిమిటెడ్ (B.C. కార్పొరేషన్) నిర్వహిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం (BPL) కింద 18-50 సంవత్సరాల మధ్య వయస్సు గల వెనుకబడిన తరగతులు, కాపు (తెలగ, బలిజ, ఒంటరి), మరియు అగ్రవర్ణాలలోని పేద (EWS) వర్గాలకు చెందిన మహిళలకు ఈ శిక్షణ ఇవ్వబడుతుంది. మహిళల అభివృద్ధికి తోడ్పడే ఈ శిక్షణలో పాల్గొనాలనుకునే అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాల కోసం సంబంధిత గ్రామ/వార్డు సచివాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లేదా మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించవచ్చు. ఈ శిక్షణకు వెనుకబడిన తరగతులకు 3113, కాపు వర్గాలకు 118, మరియు %జుబొ% వర్గాలకు 173 లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించింది. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుంది. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# 'రెడ్నం'కు అమ్ముడుపోయిన 'గ్రేటర్'

(మొదటి పేజీ నుంచి)

అధికారులు కట్టబెట్టేశారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి సుమారు 300 మీటర్ల దూరంలో ఉన్న పాత జ్కెల్ రోడ్డు జంక్షన్‌లో 'రెడ్నం' భవనం ఉంది. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి సెవెన్ హిల్స్ ఆస్పత్రికి వెళ్లే మార్గం కార్నర్‌లో ఈ భారీ భవనం ఎదుట పార్కింగ్ కోసం..కొందరు 'గ్రేటర్' ప్రాజెక్ట్స్ ఇంజినీర్లు ఆ భవన యాజమానికి అమ్ముడుపోయారు. జీవీఎంసీ నుంచి అక్కడున్న శ్మాశానవాటిక మీదుగా ఆ భవనం మీదుగా పాత డ్రెయిన్ ఉంది. అయితే నగరం సుందరీకరణలో భాగంగా ఆసియా డెవలెప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) నిధులతో అక్కడ అభివృద్ధి పనులు జరిపారు. ఆ పనుల్లోనే ఇప్పుడు అవినీతి కంపు కొడుతోంది. అందుకు మీకు చూపిస్తున్న ఈ రెండు ఫొటోలే నిదర్శనం.

**పార్కింగ్ కోసం హంగులు**

సాధారణంగా పార్కింగ్ కోసం ఎక్కడ్కెనా స్థలం కేటాయించాల్సి ఉంటుంది. అయితే జీవీఎంసీ అధికారులు మాత్రం 'రెడ్నం' భవనం పార్కింగ్ కోసం కాస్త చేతులు తడిపేలా చేశారు. రోడ్డును మంచి మరింత స్థలం ఉండేలా చేశారు. డ్రెయిన్‌పై ఫుట్‌పాత్ కాకుండా రహదారిపైకి పార్కింగ్ కనిపించేలా ప్రాజెక్టు అధికారులు హంగులద్దారు. రంగులద్దినందుకు చేతులు తడిపించుకున్నారని తెలుస్తోంది. అందుకు నాలుగడుగుల వరకు ర్యాంపు కూడా నిర్మించేలా చేసుకున్నారు. వాస్తవానికి ప్రాంతంలో నిత్యం రద్దీ ఉంటుంది. ఫ్రీ లెఫ్ట్ అనే విషయం కూడా ఆలోచించకుండా రోడ్డు కిందకు రోడ్డు అనేలా చేసేసి డబ్బులు దండేసుకున్నారు. వాహనాలన్నీ ఇంకొంచెం కింద నుంచి వెళ్లాల్సి వస్తోంది. ఆ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కూడా ఆస్కారం కనిపిస్తోంది. పోలీసులు కూడా ఈ విషయం పట్టించుకోవడం లేదు. జీవీఎంసీ అభివృద్ధి పనులు చేస్తోంది కాబట్టి మాకేంటి పనేంటనుకుంటూ మిన్నకుండిపోతున్నారు. ప్రమాదాలకు ఆస్కారం కనిపిస్తున్నా పట్టించుకునే నాథుడే లేదు. జీవీఎంసీలోని ప్రాజెక్టు అధికారులు నిబంధనలకు నీళ్లొదిలేసి ఇలా చేయడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. 'రెడ్నం' విషయమై 'సూర్య' ప్రతినిధి జీవీఎంసీ సూపరింటెండెంట్ సత్యనారాయణ రాజును వివరణ కోరగా ఆధారాలు పరిశీలించి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో పలు విషయాలపై మాట్లాడిన కొణతాల

(మొదటి పేజీ నుంచి)

మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతూ గత నెలలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ వచ్చినందుకు ధన్యవాదాలు తెలియపరుస్తూ గిరిజన ప్రాంతాల్లో పండితునటువంటి అన్నీ కూడా కాఫీ తో పాటు పసుపు చింతపండు అల్లం ఆపిల్ డ్రాగన్ ఫ్రూట్ మిరియాలు తో పాటు ఆ ప్రాంతం లో పండే ఇతర వాటికి కూడా ఆర్గానిక్ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో దైవత్వం పోయి తిరుపతి నీ వ్యాపార ప్రాంతంగా తయారు చేశారు దురదృష్టం అసాత్తు మొన్న వైకుంఠ ఏకాదశి టికెట్లు జారీ చేసే సమయంలో తొక్కేసలాటలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు పశ్చాతాపంతో సంతాపం తెలియపరచడమే కాకుండా భవిష్యత్తులో అటువంటివి జరక్కుండా ఉండాలంటే టికెట్స్ ఇచ్చేటప్పుడు ఒకే దగ్గర కౌంటర్ పెట్టే పరిస్థితి కాకుండా అన్ని జిల్లాల్లోనూ అన్ని ప్రాంతాల్లోనూ కౌంటర్లను మరియు టిటిడి ఆఫీస్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏ జిల్లాలో అయితే కలియుగ దైవమైనటువంటి వెంకటేశ్వర స్వామి ఆలయాలు లేవో ఆ జిల్లాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయాలను నిర్మించాలని కోరారు. గత ప్రభుత్వంలో స్కూల్ కిట్స్ లో 300 కోట్ల రూపాయలు దోచుకున్నట్లు తెలిపారు .చిక్కిల్లో గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది 36 కోట్లు మిగులు వచ్చిందని తెలిపారు. ఎయిడెడ్ పాఠశాలలో 4000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలియజేశారు. ఆ ఖాళీలను మళ్లీ భర్తీ చేయాలని తెలిపారు అదే విధంగా తెలుగు మీడియం పూర్తిస్థాయిలో అమలు పరుస్తున్నారు లేదా అని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు అలాగే చాలా కాలంగా తెలుగు పండిట్స్ రిక్రూట్మెంట్ ని ఆపేశారు మళ్లీ తిరిగి తెలుగు పండిట్స్ రిక్రూట్మెంట్ చేయాలని కోరారు. ప్రస్తుతం టీచింగ్ వ్యవస్థ 42 గంటలు ఉంది గతంలో 32 ఉండేది దాన్ని గత ప్రభుత్వం పెంచడం వల్ల క్వాలిటీ టీచింగ్ తగ్గిపోయిందని తెలిపారు దీనిని మళ్లీ మునపటివలె మార్చాలని కోరారు.

# జీవీఎంసీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ నుంచి)

మహిళా దినోత్సవం ఏర్పాటు చేసిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ సర్వీసెస్ ( జెమ్స్) వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహిళలు ఎంతో ఆర్థికంగా ఎదిగినా ఇంకా వారికి అన్యాయం జరుగుతుందని తెలిపారు. మహిళలలో చిన్నప్పటి నుంచే మనోధైర్యాన్ని నింపాలన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యుదయానికి ఎన్నో కార్యక్రమాలు చేసిందని, ఆదాయము లక్ష రూపాయలు కన్నా తక్కువ ఉన్న కుటుంబాలను లక్షకు పైగా ఆదాయం వచ్చే మార్గాన్ని వారికి చూపిస్తుందని తెలిపారు. మహిళలు ఇటు ఉద్యోగం తో పాటు ఇంటిని చక్కదిద్దే పనిని కూడా చేస్తారని వారి సేవలు వెలకట్టలేనివన్నారు. అనంతరం జీవీఎంసీ ఫైనాన్స్ అడ్వైజర్ మల్లికాంబ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అన్ని రంగాల్లో పురోగతిని సాధిస్తూ, ఆర్థికంగా బలపడి, మనోధైర్యంతో ,చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని తెలుపుతూ అందుకు నేడు భారతదేశ ఆర్థిక శాఖ మంత్రి ఒక మహిళ అని గుర్తు చేశారు. తదుపరి భీమిలి జోనల్ కమిషనర్ పి.ప్రసన్నవాణి మాట్లాడుతూ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ , ఆమె మహిళగా తన విద్యాభ్యాసాన్ని ఉద్యోగ నిర్వహణలో అనుభవాల్ని పంచుకున్నారు.అన్ని రంగాలలో మహిళలు పురోగతి సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జెమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్కరబోయిన అప్పలరాజు మాట్లాడుతూ ఉద్యోగంతో పాటు ఉద్యమాలలో , సామాజిక ,సంక్షేమ కార్యక్రమాల్లో కూడా మహిళలు అధికంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళలు అధికంగా పాల్గొనే ఉద్యమాలు అన్ని పురోగతిని సాధించాయని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ జెమ్స్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులందరికీ జేమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సత్యవేణి ని, జి వి ఎమ్ సి ఫైనాన్స్ అడ్వైజర్ మల్లికాంబను, జోనల్ కమిషనర్ పి.ప్రసన్నవాణిలను జీవీఎంసీ మహిళా అధికారులు,ఉద్యోగులు దుశ్శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ఈఎస్ఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి సుబ్బలక్ష్మి, విశాఖ ప్రధాన కార్యదర్శి ఇ. అప్పలరాజు, జెమ్స్ వైస్ ప్రెసిడెంట్ ఎం.రవి, ట్రెజరర్ వి. సన్యాసిరావు, వై .మూర్తి, వి.నారాయణరావు లతోపాటు జీవీఎంసీ మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనఔషధి ద్వారా అతితక్కువ ధరకే మందులు

(మొదటి పేజీ నుంచి)

దాదాపు మూడోవంతు ధరకే అతినాణ్యమైన మందులు లభిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని షాపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు జన ఔషధి వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనరిక్ ఔషదాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించినట్లు చెప్పారు. నాణ్యతను ధృవీకరించి మరీ జన ఔషదిలో మందులు విక్రయిస్తారని తెలిపారు. ఇతర మందులతో పోలిస్తే ధర చాలా తక్కువగా ఉన్నప్పటికీ, ఇవి అన్నివిధాలా శ్రేయస్కరమని పేర్కొన్నారు. వీటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో కూడా జనరిక్ మందులను సిఫార్సు చేసే విధంగా, విక్రయించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, ఔషద నియంత్రణ శాఖ ఎడి రజిత, డిటిఓ డాక్టర్ రాణి, డిసిఎంఎస్ మేనేజర్ సాయికుమార్, ఔషద నియంత్రణాధికారులు లలిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రావాడ ఒట్టి గడ్డ రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్ శ్యాం ప్రసాద్

ఇంజనీర్ ఆర్.అప్పల నాయుడు కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో నీటి వనరులతో పాటు సుందరమైన ప్రాంతాలు ఉన్నందున సద్వినియోగం చేసుకొని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధికి ఆలోచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒట్టి గెడ్డ రిజర్వాయర్ అధ్యక్షులు మొడడ్ల సత్యం నాయుడు, వైస్ చైర్మన్ ప్రసాద్, తహసీల్దార్ రెడ్డి పకీర్, రెవెన్యూ ఇన్స్పక్టర్ సీతారామ రాజు, వి ఆర్ ఓ ఎస్.బంగారి, తదితరులు, పాల్గొన్నారు.

# 'గ్రేటర్' ఇంజినీరింగ్‌లో 'రారాజు'

వాస్తవానికి ఇటీవల ఎమ్మెల్సీ కోడ్ సాగింది. దాదాపు 45రోజుల పాటు పనులకు మోక్షం కలగలేదు. అయినా రారాజు మాచేతిలో ఉన్నారనుకుంటూ సిబ్బంది కూడా అడ్డగోలుగా వ్యవహరించారు. డీవియేషన్ ఉందంటూ ఫైళ్లను పక్కనెట్టేశారు. ముఖ్యమైన ఫైళ్ల కోసం అడిగితే కోడ్ అడ్డుగా ఉందంటూ చెప్పేవారు. కానీ పైసలిస్తే ఆ ఫైల్‌కు వెంటనే మోక్షం కలిగిపోయేది. ఈ విషయం ఇక్కడివారినెవర్ని అడిగినా ఇట్టే తెలిసిపోతుంది. మరో ముఖ్య విషయం ఏంటంటే పర్సెంటేజీ శాతాన్ని కూడా అమాంతంగా పెంచేశారని తెలిసింది. గతంలో బిల్లుకు 5శాతం వరకు కమిషన్ తీసుకునే వారు. ఇప్పుడా నిబంధనలకు నీళ్లొదిలేసి అంతకు మించి అన్నట్టు పైసల సంఖ్య పెంచితే చాలు..బిల్లులపై సంతకాలయ్యేవి అంటూ కాసుక్కూర్చున్నారు. ఈ వ్యవహారంలో 'బాస్' ఆమోదం లేనిదే బిల్లులకూ ఆమోదం కలగదని ప్రచారం కూడా జరిగిపోయింది. మొత్తానికి జనవరి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ జరిగిన వసూళ్ల తంతుపైనే ఇప్పుడు జీవీఎంసీలో చర్చ జరుగుతోంది.

**మీడియా పేరిటా వసూళ్లు**

తన పబ్బం గడుపుకొనేందుకు 'బాస్' మీడియా పేరిటా వసూళ్లకు తెరదించారు. సిబ్బందికి వాటాలేసేసి కలెక్షన్ల హౌస్‌ఫుల్ అనిపించేశారు. పెద్ద పండగ సంక్రాంతి పేరిట జీవీఎంసీ ఇంజినీరింగ్‌లో పెద్ద తంతే నడిచింది. అదిప్పుడు వెలుగులోకి వచ్చింది. మీడియా ప్రతినిధులకు డబ్బులివ్వాల్సిందేనంటూ పలువురు కిందిస్థాయి అధికారులు, సిబ్బందికి టార్గెట్లు పెట్టినట్టు తెలిసింది. జీవీఎంసీ కమిషనర్ కూడా అందుబాట్లో లేకపోవడంతో వీరిది ఆడిరదే ఆట పాడిరదే పాట అయ్యింది. ఇప్పుడు మేయర్ పదవీ కాలం నాలుగేళ్లకు చేరుకుంటుండడంతో ఆ పేరు చెప్పి కూడా రారాజు దండేస్తున్నట్టు తెలిసింది. ఈ నెల 18వ తేదీకి మీడియాకు ఇంత అంటూ లక్ష్యం పెట్టేసి డబ్బులెత్తే పనిలో పడ్డారని తెలిసింది. జిల్లా కలెక్టర్ (జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ కూడా ఆయనే) దృష్టికి ఈ విషయం చేరకుండా ఆయా విభాగాల వాట్సాప్‌ల్లోనూ మెసేజీ చేరేలా 'పెద్దాయన' చేస్తున్నట్టు తెలిసింది.

# రుణాలిచ్చారు... మరి యూనిట్లు ఎక్కడ..!

(మొదటి పేజీ నుంచి)

వివరాల్లోకి వెళితే నర్సీపట్నం పరిధిలోని మాకవరపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉంది. ఈ బ్యాంకు పరిధిలో గత కొన్నేళ్లుగా ఇస్తున్న రుణాలకు ఎలాంటి షఌరిటీలు ఉండడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సీకేసీసీ రుణాల పేరిట రైతుకు తగినంత భూమి లేకపోయినా...దాదాపు రూ. 3లక్షల వరకూ రుణం మంజూరు చేసేస్తున్నారు. రైతు డిక్లరేషన్ లేకపోయినా రుణాలు మంజూరు చేసేస్తున్నారని అలాగే ఈ రుణాలు మంజూరు అయిన వారిలో చాలా మంది రైతులు ఏ గ్రామం...ఏ మండలం..ఏ జిల్లా వారో తెలీని పరిస్థితి ఉందని మాకవర పాలెం మండలం బీఎస్ పేట గ్రామానికి చెందిన పాశపు అప్పలనాయుడు డీసీసీబీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ అయిన జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

అలాగే ఓ ముగ్గురు వ్యక్తులకు ఒకే రోజున రూ. 30 లక్షల రుణం మంజూరు చేశారు. ఫ్యాక్టరీ పెడుతున్నారంటే...ఆఘ మేఘాల మీద రుణం మంజూరు చేశారు. ఇంత పెద్ద మొత్తం ఏ నిబంధనలకు అనుగుణంగా జరిగిందో కూడా ఎవరికీ తెలీదు...అయితే ఇంత వరకూ ఆ ఫ్యాక్టరీ ఎక్కడుందో ఎవరికీ కనిపించడం లేదంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఆ రుణానికి సంబంధించి ఎంత మొత్తం రికవరీ చేశారో కూడా సంబంధిత అధికారులకే ఎరుక. గేదెలు...ట్రాక్టర్లు...ఫ్యాక్టరీ...ఇతర వ్యాపారాలంటూ తమ వారిందరికీ అందిన కాడికి లోన్లు మంజూరు చేశారని అయితే రికవరీ మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో తిరిగి అదే రుణాలను టాప్ అప్‌లుగా మార్చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజాయితీగా విచారణ చేస్తే ఈ రుణాల వెనుక ఏయే మతలబులు జరిగాయో అసలు గుట్టు బయట పడుతుందని అంటున్నారు.

# ఆనందపురం మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

(మొదటి పేజీ నుంచి)

దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో స్థానిక రైతులతో కలెక్టర్ కాసేపు వివిధ అంశాలపై మాట్లాడారు. రీ-సర్వే, ఇతర సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

**గ్రామ సచివాలయం, పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ**

మండల పర్యటనలో భాగంగా గొట్టిపల్లి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవలపై సిబ్బందిని ఆరా తీశారు. పలు నివేదికలను, సిబ్బంది హాజరు పట్టీలను పరిశీలించిన ఆయన సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలను వేగంగా అందించాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించాలని ఉపదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. ప్రజలకు వైద్యపరమైన సేవలను మెరుగైన రీతిలో అందించాలని సూచించారు. సర్వే విభాగం ఏడీ సూర్యారావు, ఆనందపురం తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్, ఎంపీడీవో, సర్వే, వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పర్యటనలో ఉన్నారు.

# 'ఆధునిక మహిళలు భారతదేశ చరిత్రను తిరగరాస్తారు..

**విశాఖ ఫార్మాసిటీ ఉద్యోగి బలివాడ జగదీశ్వరరావు**

**విశాఖపట్నం, మార్చి 7, మేజర్ న్యూస్**



వంద సంవత్సరాల క్రితం గురజాడ 'శిలాలోలిత'లో పలికిన 'ఆధునిక మహిళలు భారతదేశ చరిత్రను తిరగరాస్తారు' అన్న మాటలు ఈనాడు స్త్రీవాద రచయిత్రులు నిజం చేస్తున్నారు. 1789 ఫ్రెంచి విప్లవం తర్వాత స్వేచ్ఛా సామానత్వ భావాలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ సమాజంలో అందరూ స్వేచ్ఛగా, హక్కుల్ని అనుభవించాలి. అయితే ఇక్కడ పురుష, స్త్రీల విషయంలో చాలా తేడా కనిపి స్తుంది. పురుషులకు ఒక న్యాయం, స్త్రీలకు ఒక న్యాయం. పురుషలకు వున్న హక్కులు స్త్రీలకు ఎందుకు ఉండకూడదు అనే ప్రశ్నలు ఆరంభమయ్యాయి. ఎప్పుడైతే స్త్రీలు ప్రశ్నించడం మొదలు పెట్టారో అప్పుడే వారిలో చైతన్యం పెరిగింది. ఆ చైతన్యమే 1792లో 'మేరీ ఒలప్సన క్రాఫ్ట్' రాసిన 'ది విండికేషన ఆఫ్ ది రైట్స్' అనే గ్రంథంలో చోటు చేసుకుంది. తర్వాత మహిళల హక్కుల గురించి పోరాడిన ఫ్రెంచ్ సప్ర గెట్ ఒలింపు-డి గుజే. ఈమె స్త్రీల సంపూర్ణ రాజకీయ ఆర్థిక స్వేచ్ఛ కోసం కృషి చేసింది. ఇండియాకు చెందిన పండిత రమాబాయి హిందూ ఛాందస భావాల్ని వ్యతిరేఖించింది. భారతదేశంలో స్త్రీల హక్కుల గూర్చి పోరాడిన తొలితరం స్త్రీలలో ఈమె ఒకరు. 1942లో ఫ్రెంచ్ రచయిత్రి 'సైమన్-డి-బోరా' రాసిన 'ది సెకెండ్ సెక్స్' గ్రంథంలో స్త్రీ సేచ్ఛకు సంబంధించిన మౌలికమైన అనేక అంశాల్ని బయట పెట్టింది. వివాహ, కుటుంబ వ్యవస్థలు స్త్రీల అణిచివేతకు ఎలా కారణమయ్యాయో ఆ గ్రంథంలో వివరించారు. దీన్ని ఆధారంగా చేసుకొనే స్త్రీ వాదం బాగా అభివృద్ధి చెందింది.

భారతదేశంలో 20వ శతాబ్దాన్ని ఉద్యమాల యుగమని చెప్పవచ్చు. సాంఘిక, ఆర్థిక, రాజ కీయాది విషయాలు అనేక మార్పులకు గురయ్యాయి. ఆంగ్లేయుల ప్రభావం దేశంలోని ప్రతి అంశంపై పడింది. ఆ ప్రభావంతో భారతదేశంలోని మతాచార సాంప్రదాయాలపై ఎదురు తిరిగారు. స్త్రీలపై ఉన్న అణిచివేతను, లింగవివక్షతను వ్యతిరేఖించడం జరిగింది. బాల్య వివాహాలు, సతీ సహగమనం మొదలైన వాటిని తీవ్రంగా నిరసించారు. స్త్రీ విద్య ఆవశ్యకతను గూర్చి విస్తృత ప్రచారం చేశారు. అయితే స్త్రీ ప్రగతికి విద్యని ప్రధానాంశంగా గుర్తించినప్పటికి, అది కుటుంబ పరిధిని దాటలేదు. కుటుంబంలో స్త్రీల సాంప్ర దాయకతను పటిష్టం చేయడం, శిశుపోషణ, పాతివ్రత్య ధర్మాల్ని సయర్థవంతంగా అమలు చేయడమే ఉద్యమ లక్ష్యమని విమర్శకులు గుర్తించారు.

స్వాతంత్ర్యానానంతరం స్త్రీలు రాజకీయాల్లో ప్రవేశించి ప్రజాస్వామ్య హక్కుల కోసం డిమాండ్ చేయగలిగే స్థాయికి ఎదిగారు. కానీ తమ స్వేఛ్ఛా, స్వాతంత్ర్యాయాలకు అవరోధంగా వున్న పితృ స్వామ్య వ్యవస్థని ప్రశ్నించే చైతన్యం పొందలేక పోయారు. స్త్రీ కుటుంబ పరిధిని దాటి సామాజిక జీవితంలో ప్రవేశించినప్పటికీ వ్యాపార వస్తువుగా మిగిలింది తప్ప వ్యక్తిత్వాన్ని పెంచుకోలేక పోయింది.

అంతర్జాతీయంగా స్త్రీలు పురుషులుతో పాటు మానవ హక్కుల కోసం, ఓటు హక్కు కోసం, వేతన క్రమంలో సమానత్వం కోసం పోరాటాలు చేశారు. చేస్తున్నారు. సాంఘీకంగా ప్రపంచవ్యాప్తంగా స్త్రీ వంచించబడుతునే వుంది. మత గ్రంధాలు, చట్టాలు రాసేది పురుషులే. స్త్రీలు ఈనాడు ఏ దేశంలో ఉన్నా సమస్యలు స్వరూపాలు బిన్నమైనప్పటకి స్వభావాలు, అనుభూతులు, సెంటిమెంట్లు, స్పందనల్లో తేడాలుండవు. వివాహం, కుటుంబం, మాతృత్వం, ఆర్థిక అవసరాలు, సాంఘిక సంబంధాలు వంటివి ఎక్కడ ఉంటాయో అక్కడ సమస్యలు ఉత్పన్నమవుతాయి. సమస్యలు యొక్క పరిపక్వత పరాకాష్ట దశను సూచించే చైతన్యం,ప్రతిఘటన ఎక్కడ ఉంటే అక్కడ ఉద్యమాలు ఊపిరిపోసుకుంటాయి. ఫెమినిస్టు ఉద్యమం అలా పుట్టిందే. సమాజంలోని సాంఘిక సంబంధాల్ని కుటుంభంలో ఉన్న పురుషాధికారాన్ని మౌళికంగా ప్రశ్నించడం ఈవాదం యొక్క ముఖ్యోద్దేశం. ప్రపంచ వ్యాప్తమైన ఈ ఫెమినిస్టు ఉద్యమానికి మార్ఫ్, ఎంగిల్స్, లెనిన్, ఎల్, హెచ్. మార్గన్, షీలారోబోతం, ఎలిసన్ లాంటి ఆర్థిక, సాంఘిక, రాజకీయ శాస్త్రవేత్తల సిద్ధాంతాలే ఆయువుపట్టు. ఆంధ్రప్రదేశ్లోని ఫెమినిస్టులు ఎక్కువ భాగం

సోషలిస్ట్ ఫెమినిస్టులుగానే చెప్పుకొన్నారు. లిబరల్,

రాడికల్, సోషలిస్ట్ ఫెమినిజాల్లోని అనుకూలాంశాలను తీసుకుని రాస్తున్నారని ప్రముఖ ఫెమినిస్ట్ ఓల్గా అన్నారు.

"(మహిళా దినోత్సవం సందర్భంగా.. స్త్రీవాదం- చారిత్రిక నేపథ్యం)

రెండు ప్రపంచ యుద్ధాల మద్య కాలంలో ఏర్పడిన సంక్షోభం నుండి మనిషి ఉనికిని చాటిచెప్పిన 'అస్థిత్వవాదం' సిద్ధాంతకర్త సీన్పాల్సెరీ సన్నిహితురాలు 'సైమన్ బావ్- సెకెండ్ సెక్స్ గ్రంథాన్ని రచించారు. ఆడపిల్లలు పుట్టరు, తయారు చేయబడతారు. చిన్ననాటి నుంచే ఆడపిల్లలకు, మగపిల్లలకు వేర్వేరుగా శిక్షణ ఇవ్వబడుతుంది. అనే ఆలోచనల్ని ఆమె ప్రకటించారు. స్త్రీ సమస్య కేవలం సంస్కరణ వాద ధృక్పథం వల్ల పరిష్కారం అయ్యేది కాదని, ఇది రాజకీయ ప్రాధాన్యం గలదిగా గుర్తిస్తూ స్త్రీ పురుషులు మద్య అసమానతలకు మూలకారనాలుగా లింగవివక్షను, పితృస్వామ్యాన్ని నిర్ధారణ చేసి చూపడం ద్వారా స్త్రీవాదం విమర్శనాత్మక సాంఘిక విశ్లేషణకు శాస్త్రీయమైన సాధనాల్ని అందించింది. ఎలాంటి గుర్తింపు లేని ఇంటిపని కూడా ప్రధానమైన చర్చినీయాంశంగా మారింది.

మార్కిస్టు సిద్ధాంతకర్తల్లో ఒకరైన ఏంగిల్స్- కుటుంబం పుట్టు పూర్వోత్తరాల గురించి18 84లో వ్రాసిన సుప్తకంలో సామాజిక అభివృద్ధి క్రమంలో స్త్రీ నిర్వహించిన పాత్రను ప్రధానం చేసి వ్రాస్తూ, ఆమె అవస్థలను పేర్కొన్నాడు. స్త్రీవాద ఆలోచనా దృక్పథం మరింత బలపడటానికి ఇది దోహదం చేసింది.

ఐక్యరాజ్యసమితి 1970లో సంక్షేమ కార్యక్రమాల్ని సమీక్షించినప్పుడు, స్త్రీల విషయంలో ఎటువంటి పురోగతి లేదన్న వాస్తవం వెలుగులోకి వచ్చింది. స్త్రీల విషయంలో ఒక ప్రత్యేకమైన కృషి జరగాలన్న లక్ష్యంతో 1975 సంవత్సరాన్ని 'యునెస్కో' అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ప్రకటించింది. అనేక దేశాల్లో మహిళల జీవనంపై అధ్యయనం ప్రారంభమయ్యింది. కేవలం ఏడాది కాలంలో స్త్రీల జీవన స్థితిగతుల్లో మార్పు రాదని గ్రహించిన 'యునెస్కో 1975-85 దశకాన్ని 'అంతర్జాతీయ మహిళా దశాబ్దం'గా ప్రకటించడం వల్ల దేశ దేశాల్లో మహిళల సమస్యలపై, సదస్సులూ, సమాలోచనలూ, మహా సభలు నిర్వహించబడినాయి. స్త్రీల దృక్కోణం నుండి స్త్రీల స్థితిగతులనూ, సమాజాన్ని అధ్యయనం చేసే క్రమం తీవ్రమయింది. ఇందులో భాగంగానే మనదేశంలోనూ, మన రాష్ట్రంలోనూ

స్త్రీవాద ఆలోచనా ధోరణి ఒక ప్రత్యేకమైన ఆలోచనాధారంగా సామాజిక ఉద్యమాలలోనూ, సాహిత్యరంగం మీద నూతన బలమైన ప్రభావాన్ని కలిగించింది.

స్త్రీల సమస్యలు గూర్చి కందుకూరి. గురజాడ, 'చలం, కొడవంటి రచనలు చేశారు. రంగనాయకమ్మ, 'ఓల్గా, జయప్రభ, కొండేపూడి నిర్మల, విమల, ఘంటశాల నిర్మల, పాటిబండ్ల రజనిత మొదలైన వారు

"స్త్రీవాద ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. స్త్రీలపై జరిగిన అన్ని అరాచకాల్ని అణిచివేతను. చాలా స్పష్టంగా ప్రశ్నించడం ప్రారంభించారు. ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక ఉద్యమాల్లో ఇప్పుడు స్త్రీలు చైతన్యాన్ని పొందారు. పురుషులుతో సమానంగా సమాజంలో స్త్రీలు మునుముందుకు నడుస్తున్నారు.

**స్కాండినేవియన్ దేశాల్లోనే మహిళలకు స్వేచ్ఛ**

ప్రపంచంలో మహిళలు అన్ని విధాల - ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా స్వేచ్ఛను అనుభవిస్తున్న మొదటి మూడు అగ్రదేశాలు స్కాండినేవియన్ దేశాలైన స్వీడన్, నార్వే, డెన్మార్కున్నాయి. యూరప్లో ఒక మూల ఉన్న అంతచిన్న దేశాలే మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశాలని తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. స్వీడన్ రాజ కుటుంబంలో చట్ట ప్రకారం స్త్రీ, పురుషుడాన్నదానితో నిమిత్తం లేకుండా ప్రథమ సంతానానికే వారసత్వాధికారం సంక్రమిస్తుంది. నేటికి అదే చట్టం అమలులో వుంది. నార్వేలో కూడా అదే పద్ధతి అవలంభిస్తున్నారు. ఆయా దేశాల్లో మహిళలు పట్ల వివక్ష చూపించడం నేరం అవుతుంది. స్టాక్హోంలో రాత్రి పూట మహిళలు ప్రయాణం చేస్తే సగం మాత్రమే టాక్సీ చార్జీలు వసూలు చేస్తారు.

**చట్ట సభల్లో రిజర్వేషన్తోనే మహిళలకు పూర్తి స్వేచ్ఛ**

భారతీయ మహిళలు సాధారణంగా, ఫలానా వ్యక్తి కుమార్తె గానో, భార్యగానో, తల్లిగా పురుషులతో సంబంధం ఆధారంగానే గుర్తిస్తారు. చాలా కుటుంబాల్లో వ్యక్తిగత విషయాల్లో సయితం మహిళల అభిప్రాయాలకు విలువ లేదు. వారి సేవలకు ప్రతిఫలం లేదు. వారి శక్తి సామర్థ్యాలకు మెప్పు లేదు. పురుషాధిక్య సమాజంలో వారు అణుకువుగా జీవించాలి. చాలా సంధర్భాల్లో స్త్రీకి స్త్రీయే శత్రువు కావడం గర్హనీయం. ఇటువంటి పరిస్తితుల్లో 1993 లో ఆమోదించబడిన 73, 74వ రాజ్యాంగ సవరణలు ద్వారా పంచాయితీరాజ్, పురపాలక సంస్థలు బలోపేతం అయ్యాయి. ఇందులో భాగంగా స్థానిక సంస్థల్లో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లను రిజర్వ్ చేసారు. లోక్సభలోని మొత్తం సభ్యుల్లో 15 శాతం మంది మాత్రమే మహిళా ప్రాతినిధ్యం ఉంది. రాష్ట్ర శాసనసభలలో మహిళలు సగటున మొత్తం సభ్యుల్లో 9శాతమే ఉన్నారు. 2016లో భారతదేశంలోని మహిళల స్థితిగతులపై తయారు చేసిన నివేదిక పార్ల మెంట్, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం దుర్భరంగా కొనసాగుతున్నదని పేర్కొంది. స్థానిక సంస్థలు, రాష్ట్ర శాసనసభలు, పార్లమెంట్, మంత్రివర్గ స్థాయిలో, ప్రభుత్వంలోని అన్ని నిర్ణయాత్మక సంస్థలలో మహిళలకు కనీసం 50 శాతం సీట్లను రిజర్వ్ చేయాలని ఇది సిఫార్సు చేసింది. చట్ట సభల్లో మహిళలకు సీట్లను రిజర్వ్ చేయడానికి 1996 నుంచి రాజ్యాంగ సవ రణ చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించినప్పటకీ, వివిధ కారణాల వల్ల అవి ఫలించలేదు. 2023 సెప్టెంబర్ 19న 128వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు చట్ట సభల్లో మూడింట ఒక వంతు సీట్లను రిజర్వ్ చేయడానికి బిల్లు పెట్టడం జరిగింది. ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించడం జరిగింది. అయితే ఇది 2026లో జరిగే జనాభా లెక్కల సేకరణ పూర్తయిన తరువాత అంటే 2029 ఎన్నికల అవకాశముంది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా



అక్కయ్యపాలెం మార్చి 7 మేజర్ న్యూస్

ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాల మేరకు, ఏపీఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉష ధ్యక్షురాలు శ్రీమతి లత గార్ల సూచన మేరకువిశాఖజిల్లా ఏపీఎంఎఫ్ కార్యవర్గ బృందం , అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తూ దీనికి ముఖ్య అతిథిగా గౌరవనీయులైన కమిషనర్ పోలీస్ గారైన మిస్సెస్ సువస్రీ బాగ్చి పాల్గొన్నారు.ఆహ్వానించిన వారు కిరణ్ కుమార్ సురేష్ అధ్యక్ష కార్యదర్శులు ఏపీఎంఎఫ్ విశాఖపట్నం

## ముస్లిం కుటుంబానికి వాసుపల్లి రూ.5000 సాయం



విశాఖపట్నం, మార్చి 7, మేజర్ న్యూస్

మైనార్టీ వర్గానికి చెందిన ఓ పేద వధువు వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. దక్షిణ నియోజకవర్గ పేదల ఆపద్బాంధవుడు వాసుపల్లి గణేష్ కుమార్ నిర్విరామ సేవ కార్యక్రమంలో భాగంగా ఆశీలమెట్ట కార్యాలయంలో ముస్లిం వధువు కి ఐదువేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో తనపై ఎంతో ప్రేమ అభిమానాలు చూపించే ముస్లిం మైనారిటీలకు ఎప్పుడు అండగా ఉంటానని వెల్లడించారు. మహమ్మద్ సలీం రషీద బేగం కుమార్తె వివాహ వేడుకలకు వాసుపల్లిని ఆహ్వానించారు. ఈ మేరకు ఒక్కటి కాబోతున్న పర్వీణ్( షాహిన్), మహమ్మద్ సుభాని జంట నిండు నూరేళ్లు దాంపత్య జీవితాన్ని సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించాలి. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా సెక్రటరీ అమ్మాజీ, 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతక మాణిక్యాలరావు, 35వ వార్డ్ అధ్యక్షుడు ఆలూపన కనకా రెడ్డి, 39వవార్డ్ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్,42వవార్డ్ అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్,లింగం శ్రీను,అరుగుల రాజు, వాసుపల్లి రాజు కోరాడ సురేష్, నౌషద్,వేణు,బుల్లెట్ రవి, తమ్మినేని శ్రీను,రోజా, రమణి,అజయ్, చింతకాయల వాసు, రాంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ నాయుడు రెండు స్కూలుకు పిల్లల ఆట వస్తువులు బహుకరణ



మునగపాక మార్చి 7 మేజర్ న్యూస్

మండలంలో టి సరస పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఫొలమర శెట్టి వెంకట చిన్న అప్పారావు, కుమారుడైన ఫొలమరశెట్టి జగన్నాథ్ వురఫ్ నాయుడు అమెరికాలో ఉద్యోగరీత్యా స్థిరపడినాడు, నాయుడు తండ్రి పలమరశెట్టి వెంకట చిన్నప్పారావు ఏకదాటిగా 20 సంవత్సరాలు సర్పంచ్ గా, పది సంవత్సరాలు ఎంపీటీసీగా గ్రామానికి అనేక సేవలు చేశారు, తండ్రి బాటలోనే, తండ్రికి తగ్గ తనయుడుగా నాయుడు జన్మనిచ్చిన స్వగ్రామమైన సరసపల్లి, రామా రాయుడుపేట స్కూల్ పిల్లలకు ఆట వస్తువులు స్వింగ్ ఉయ్యాల, జారుడుబల్ల, రంగులరాట్నం, పిల్లలకు ఉపయోగపడే ఆట వస్తువులు సుమారు 150000 విలువ చేసే వస్తువులు తన తల్లి పలమర శెట్టి ఎల్లయ్యమ్మ జ్ఞాపకార్థం ఆట వస్తువులు అందించాలని ఎన్నారై నాయుడు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి శివ నాయుడు, హెచ్ఎం జి మల్లేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ పలమరశెట్టి ఆనందరావు, సిఆర్ఎంటి మద్దాల గోవిందరావు, విద్యావేత్త హెచ్ఎం మల్ల కోటేశ్వరరావు, అనకాపల్లి మండల వీఆర్వో పోలమరశెట్టి వీరప్పారావు, ఎల్లపు వీరయ్య కుమారుడు ఎల్లపు నాగేశ్వరరావు, గ్రామస్తులు, పేరెంట్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అన్న క్యాంటీన్ వద్ద పరిసరాలు పరిశుభ్రం

ఆమదాలవలస, మార్చి 7, మేజర్ న్యూస్



ఆమదాలవలస పట్టణంలో అన్న క్యాంటీన్ పరిసరాలను కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రతగా ఉంచాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు. అపారిశుద్ధ్య నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతంగా జీవించవచ్చునున్నారు. చెత్తను రోడ్డుపై వేయకుండా చెత్త వాహనాలకు అందజేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో అపారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ పరిశీలనలో శానిటరీ సెక్రెటరీ సింహాచలం ఉన్నారు.

## జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటుకు ఎమ్మెల్యేల చొరవ అభినందనీయం



ఆమదాలవలస, మార్చి 7, మేజర్ న్యూస్

జిల్లా ఆదివాసి గిరిజన ప్రజలు ఎదురు చూస్తున్న సమయంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గౌతు శిరీష, బొగ్గు రవణమూర్తి చొరవతో అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటుకు కృషి చేయడం ఎంతో అభినందనీయమని ఆమదాలవలస చెందిన సైకత శిల్పి గేదెల హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత ప్రభత్వ కాలంలో జిల్లాల విభజన సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి సీతంపేట మండలం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (%×ుణూ%) పార్వతిపురం జిల్లాలో విలీనం చేయడంతో, శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ఆదివాసి గిరిజన అభివృద్ధి కుంటుపడింది. ఆదివాసి గిరిజన అభివృద్ధి కోసం ప్రత్యేక పాలన సౌలభ్యంలో బాగంగా ప్రతి జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు ద్వారా ఆదివాసి సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రత్యేక పాలన ఐటీడీఏ సంస్థతో కొనసాగుతున్న తరుణంలో, సీతంపేటలో ఉన్న ఐటీడీఏ జిల్లాలో లేకుండా పోయింది. ఇటు ఇచ్ఛాపురం మొదలుకొని అటు రణస్థలం వరకు ఉన్న ఆదివాసి గిరిజనుల వెతలు చెప్పుకోవడానికి అగమ్యగోచరంగా మారింది.గత ప్రభుత్వంలో ఐటీడీఏ ఏర్పాటు మెళియపుట్టి లో అంటూ ప్రచారం చేశారు. కానీ అది కార్యరూపం దాల్చలేదు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. దీని ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## "అడ్డగోలుగా అటవీశాఖ సెక్షన్ విభజన " పేరుకే కొత్తూరు సెక్షన్, అందులో కొత్తూరు మండలం ఎత్తివేత. కొత్తూరు మండలం లేని కొత్తూరు సెక్షన్ పార్వతీపురం మన్యం జిల్లా లోనికి.లిఅనాలోచిత, అడ్డగోలుగా అక్రమంగా విడదీసిన గత వైసీపీ ప్రభుత్వం లిప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు.



కొత్తూరు మార్చి 07(మేజర్ న్యూస్ )

వైసీపీ ప్రభుత్వం గతంలో చేపట్టిన జిల్లాల పునర్విభజన లో పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలానికి తీరని అన్యాయం జరిగిందన్న ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. జిల్లాల పునర్విభజన లో మాజీ శాసన సభ్యులు రెడ్డి శాంతి అడ్డుకొంటే కొత్తూరు అటవీ సెక్షన్ కనుమరుగయ్యే ఉండేది కాదని పలువురు భావిస్తున్నారు.అప్పట్లో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి విభజన ను అడ్డుకొంటే 70 ఏండ్ల చరిత్ర గల కొత్తూరు అటవీ శాఖ సెక్షన్ కనుమరుగయ్యేది కాదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది. కొత్తూరు పారెస్ట్ సెక్షన్ పరిధి భామిని మండలం పూర్తిగా, కొత్తూరు మండలం లో కొంత భాగం, హిరమండలం మండలంలోని గొట్టాబెరేజ్ వరకు , అదే విధంగా సీతంపేట లోని బగ్గ మర్రిపాడు పారెస్ట్ బీట్, ఇవికాకుండా 650 ఎకరాల టేకు ప్లాంటేషన్ తో కొత్తూరు పారెస్ట్ సెక్షన్ ఏర్పాటు చేశారు.ఈ సెక్షన్ పరిధిలో పదిమంది సిబ్బంది పనిచేశారు. అటువంటి కొత్తూరు పారెస్ట్ సెక్షన్ ను వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా విభజనతోజిల్లాఅటవీ శాఖ చిత్ర పటం నుండి కొత్తూరు మండలం కనుమరుగైంది. భామిని మండలం, సీతంపేట మండలం కొన్ని పంచాయితీ లతో ఏర్పాటు చేసిన సెక్షన్ కు కొత్తూరు పేరు పెట్టి దీనిని పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ రేంజ్ పరిధి విలీనం చేశారు. పేరుకే కొత్తూరుగాని కొత్తూరు కు కు చెందిన ఒక్క గ్రామం లేదు.గతంలో ఉన్న కొత్తూరుమండల కేంద్రం నుండి నివగాం మాతల వంశధారవంతెన వరకు గల కొత్తూరు భూబాగాన్ని పాతపట్నం పారెస్ట్ సెక్షన్ పరిధి లోనికి, అదేవిధంగా మండలంపరిధి లో గల మెట్టూరు నుండి గొట్టాబేరేజ్ వరకు కొత్తూరు పారెస్ట్ సెక్షన్ పరిది లో ఉండేది. దీనిని 30 కిలోమీటర్లు దూరంలో గల సారవకోట సెక్షన్ పరిధిలో విలీనం చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా అటవీశాఖ విభజన చేయడం వలన జిల్లా చిత్ర పటం లో కొత్తూరు మండలం కనుమరుగై పోయింది. వైసీపీ నాయకులు అనాలోచిత నిర్ణయాలు వల్ల కొత్తూరు మండల ప్రజలు నానా ఇక్కట్లు కు గురౌతున్నారు.కొత్తూరు పారెస్ట్ కార్యాలయం లో పాలకొండ సెక్షన్ అధికారులు కార్యాకాలాపాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా రెవిన్యూ డివిజన్, పోలీస్ సర్కిల్ ఏర్పాటు లో కూడ కొత్తూరు మండలానికి తీవ్ర అన్యాయం జరిగింది.రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసినప్పుడు రవాణా సౌకర్యం ఉన్న శ్రీకాకుళం డివిజన్ లో విలీనం చేయకుండా రవాణా సౌకర్యం పూర్తి గా లేని టెక్కలి డివిజన్ లో విలీనం చేశారు. రెవిన్యూ సమస్యలు పరిష్కారం కోసం కొత్తూరు మండల ప్రజలు పడుతున్న ఇక్కట్లు ప్రజాప్రతినిధుల దరి చేరడం లేదు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ విషయం లో జరిగింది. కొత్తూరు సర్కిల్ పరిధిలో గల బత్తిలి, సీతంపేట, దోనుబాయి పోలీస్ స్టేషన్లు పాలకొండ విలీనం చేసి కొత్తూరు స్టేషన్ ను పాతపట్నం సర్కిల్ లో విలీనం చేశారు. అప్పట్లో వైసీపీ లో ఉన్న తులసీ వర ప్రసాదరావు చొరవతో కొత్తూరు లో సర్కిల్ కార్యాలయం ఏర్పాటయ్యే విధంగా కృషి చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.

## స్వర్ణాంధ్ర సర్వే శత శాతం పూర్తి చేయాలి

### -ఎంపీడీవో , డిడి స్వరూప రాణి



మక్కువ, మార్చి 7, మేజర్ న్యూస్ :-

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర సర్వేను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని మక్కువ ఎంపీడీవో , డిడి స్వరూప రాణి సూచించారు. శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో గల సచివాలయ ఉద్యోగులకు స్వర్ణంధ్ర సర్వే పై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర సర్వేను ఈనెల 8వ తేదీ అనగా శనివారం నుండి13వ తేదీలోగా శత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో సచివాలయ సిబ్బంది తమ తమ పరిధిలో గల గ్రామాల్లో సర్వే బాధ్యతగా నిర్వహించాలని ఆమె ఈ శిక్షణ కార్యక్రమంలో మక్కువ మండల ప్రత్యేక అధికారి వి తిరుపతయ్య (ఏడీ ఫిషరీస్) ఈవోపీఆర్ , పి దేవకుమార్ తో పాటు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## కమీషనర్‌గా జయరాం

పాలకొండ, మేజర్ న్యూస్



పాలకొండ నగరపంచాయితీ కమీషనర్ గా టి. జయరాం ను నియమింతులయ్యారు. ఇంతవరకు మేనేజర్ గా భాద్యతలు వ్యవహరిస్తున్న తుమ్మి.జయరాం కి నగర పంచాయితీ కమీషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత కమీషనర్ సర్వేశ్వర రావు ఏసీబి కి చిక్కడం తో ఆయన ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. పరిపాలన సౌలభ్యం కోసం జయరాం కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వ్యాలు జారీ చేశారు. జయరాం నియామకం పట్ల నగర పంచాయతీ చైర్మన్ పల్ల ప్రతాప్, కౌన్సిలర్ లు వెలమల మన్మధ రావు, కోడెం విజయకుమార్, భాసూరు కాంతారావు, కడగల రమణ, చిన్ని అభినందనలు తెలియజేశారు

## "జనం గుండె చప్పుడు"- జన చేతన వ్యవస్థాపకుడు - ఆదివాసీల ఆరాధ్యుడు స్వర్గీయ మజ్జి శంకర రెడ్డి

పాలకొండ మేజర్ న్యూస్



"జనం గుండె చప్పుడు"- జన చేతన వ్యవస్థాపకుడు - ఆదివాసీల ఆరాధ్యుడు స్వర్గీయ మజ్జి శంకర రెడ్డి ఆశయ సాధన లక్ష్యంగా జన చేతన స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని సంస్థ కార్యదర్శి బగాది శశి భూషణ చౌదరి అన్నారు. స్వర్గీయ శంకర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీతంపేట మండలం లోని గొయిది గ్రామంలో సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ శంకర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చౌదరి మాట్లాడుతూ శంకర రెడ్డి సవర తెగ మాతృ భాషలో విద్యా బోధన ద్వారా గ్రామ స్థాయిలో సవర భాషా పాఠశాలలు నెలకొల్పి సవర భాష లో బోధనకు కృషి చేసి ఆదివాసీల అక్షరాస్యత శాతం పెంచి, ఆదివాసీలకు ఆరాధ్యుడు అయ్యారని పేర్కొన్నారు. అదివాసీల్లో ఉన్న భయం పోగొట్టి, బేరమాడే శక్తి, ప్రశ్నించే తత్వం అలవాటు చేశారని అన్నారు. సంతలలో ధర్మ కాటాలు ఏర్పాటు చేసి వారికి జరుగుతున్న దోపిడీ, అన్యాయంపై చైతన్యపరిచి విముక్తి కల్పించారని, ఆదివాసీల అటవీ హక్కులూ, చట్టాలు, మహిళా చట్టాలు, బాలల హక్కులు, విద్య కోసం నిరంతరం శ్రమించారనీ చౌదరి అన్నారు. సంస్థ అధ్యక్షులు ఎం. వసంత కుమారి మాట్లాడుతూ విశాఖపట్నం లో పుట్టి ఇక్కడి ఆదివాసీలు, బడుగు బలహీనర్గాల ప్రజల అభివృద్ధికి, అభ్యుదయానికి కృషి చేస్తూ వారిలో ఒకరిగా మమేక మైపోయారని అన్నారు. స్థానిక సర్పంచ్ కుండంగి రమణమ్మ మాట్లడుతూ మా ఆదివాసీలకు మాట్లాడడం తో పాటు మాలో రాజకీయ చైతన్యం కల్గించారని పేర్కొన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బిడ్డిక సరోజినమ్మ మాట్లడుతూ మహిళా సంఘాలు ఏర్పాటు, పొదుపు చేయటం అలవాటు చేసి మా ఆర్థికాభివృద్ధి కి దోహదపడ్డారని అన్నారు. అనంతరం పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, బిస్కట్లు పంచడంతో పాటు వృద్ధ మహిళలకు చీరలు పంచిపెట్టడం జరిగింది. కార్యక్రమంలో ఎం ఎం ఎస్ మాజీ అధ్యక్షురాలు బిడ్డిక కళావతి, జన చేతన సిబ్బంది ఎల్. క్రిష్ణా రావు, ఎల్. శేషు కుమార్ తో పాటు గ్రామస్తులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సర్వే శత శాతం పూర్తి చేయాలి


### -పేదరికం లేని సమాజం లక్ష్యంగా పి4 సర్వే -నేటి నుంచి 18వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది ద్వారా కార్యక్రమం -నిర్దేశించిన సమయంలోగా సర్వే పూర్తి చేయాలి -ఎంపీడీవో పి త్రివిక్రమారావు.



సీతానగరం మార్చి7,మేజర్ న్యూస్:

పేదరికం లేని సమాజం లక్ష్యంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పి4 సర్వే ప్రక్రియను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని ఎంపీడీవో పి త్రివిక్రమారావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం పీ4 సర్వేపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచి వాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, వారి జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడం ద్వారా పేదరికాన్ని దూరం చేయడం పీ4 విధాన లక్ష్యమని వివరించారు. పి4 లక్ష్య సాధనకై శనివారం నుంచి ఈనెల 28వ తేదీ వరకు సర్వే చేయాలని తెలిపారు. పేదల అవసరాలను గుర్తించి, వారి సమగ్రాభివృద్ధికి అవ సరమైన ప్రాజెక్టుల రూప కల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందన్నారు. కుటుంబాలు ప్రస్తుతం అందు కుంటు న్న పథకాలపై ఈసర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధా రంగా ఇంటి అవసరాలకు అను గుణంగా సమర్థవంతమైన ప్రణా ళికల రూపకల్పనకు వీలవుతుంద న్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ పి4 సర్వేకు సంబంధించిన సమా చారమును కుటుంబాలకు వివరించి కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరిమితులతో కచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో పొందుపరచిన 27 ప్రశ్నల ద్వారా సేకరించాలని తెలియ జేశారు. సర్వే చేస్తున్న సమయంలో ఆయా కుటుం బాల వారికి ఏమైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజు ల్లో పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అన శాఖల సమన్వయంతో సమిష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయ వంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా వచ్చే ఐదు సంవ త్సరాల్లో పేదరిక నిర్మూలనకు అవ సరమైన చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు.ఈవిధానంపై ప్రజల అభిప్రాయం వెబ్ పోర్టల్ ద్వారా అత్యధిక సంఖ్యలో సేకరించి నమోదు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఏవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ ఉప తాసిల్దార్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## సెంచూరియన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నెల్లిమర్ల, మార్చి 7, మేజర్ న్యూస్:

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ బంగారుపాప ముఖ్య అతిథిగా విచ్చేసారు. మహిళల సాధికారత వారోత్సవాల్లో భాగంగా మహిళల భద్రత, సాధికారత అనే అంశాలపై ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ మహిళలు ఉన్నత లక్ష్య సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందుకు ఉదాహరణగా మార్షల్ ఆర్ట్స్ లో పేరొందిన బ్రూస్లీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి తదితరులు ప్రసంగించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

# జ్వరాలపై అప్రమత్తం చేయండి.

## -జీయ్యమ్మ వలస మండల పర్యటనలో కలెక్టర్ శ్యాం ప్రసాద్.





(జియ్యమ్మ వలస/గుమ్మలక్ష్మీపురం).మార్చి 7:(మేజర్ న్యూస్).



గ్రామాల్లో జ్వరాల నియంత్రణకు అనుమానితులను రక్త పరీక్షలు నిర్వహించి తీవ్రతరం కాకుండా అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ వైద్య అధికారులను ఆదేశించారు. జియ్యమ్మ వలస మండలంలోని రావాడ రామ భద్రాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ఎక్కడ నుంచి వచ్చారు, ఏ ఏ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చింది రోగులనుంచి విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉన్నది, లేనిది వాకబు చేశారు. మలేరియా జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరినట్లు బాధితులు తెలపగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు చీకటి శంకర్ రావు ను ఆదేశించారు. పి హెచ్ సి లోని జనరల్ వార్డు, లేబర్ గది,రక్త పరీక్షలు నిర్వహణ వివరాలు, మందుల నిల్వలు నిశితంగా పరిశీలించారు. మందుల కొరత ఏమైనా ఉందా అంటూ పార్మశిస్ట్ అనిత ను ప్రశ్నించగా సరిపడా మందులు ఉన్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మందులు అవసరమైతే ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుంచి వినియోగించాలని సూచించారు. జ్వరాలకు కారణాలను వైద్యులను ప్రశ్నించగా వేసవి తీవ్రత, సీజనల్ గా వస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి తో ఫోన్లో మాట్లాడి గ్రామాల్లో జ్వర బాధితులు, రోజువారీ వైద్య నివేదికలను తక్షణమే పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో రక్త పరీక్షలు నిర్వహించి జ్వరాలు తీవ్రం కాకుండా అప్రమత్తం చేయాలని సూచించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రత పాటించడం, కలుషిత నీరు తాగకుండా జాగ్రత్తలు పాటించే విధంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. వైద్య సేవలు సకాలంలో అందించడంలో నిర్లక్ష్యానికి తావివ్వరాదని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో తాసీల్దార్ రెడ్డి పకిర్, ఎమ్ పి డి వో ఉమా మహేశ్వరీ, వైద్య సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా ప్రతిష్ట ను రామారావు పెంచారు.భీశెట్టి



విజయనగరం టౌన్ , మార్చి7 , మేజర్ న్యూస్ :

జిల్లా వాసిగా, జిల్లా సమగ్ర శిక్షా ప్రాజెక్టు అదనపు సమన్వయ కర్తగా పనిచేస్తున్న డాక్టర్ రామారావు రైతులకోసం,గృహ వినియోగదారుల కోసం తయారుచేసిన పాలీమర్ పుల్లీడ్రైవన్ సెంట్రీ ఫ్యూగల్ పంపుకు కేంద్ర ప్రభుత్వం నుంచి పేటెంట్ హక్కులు దక్కడం విజయనగరం జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచినట్లు అయ్యిందని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శుక్రవారం సమగ్ర శిక్షా ఏపీడి డాక్టర్ రామారావుని జిల్లా పౌరవేదిక బృందం తో కలిసి సత్కరించిన అనంతరం భీశెట్టి మాట్లాడుతూ ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో పీహెచ్ డి చేసిన తరువాత పదేళ్ల పాటు ఒక ప్రోజెక్టు కోసం ఆలోచన చేసి పాలీమర్ పుల్లీ డ్రైవెన్ సెంట్రీ ఫ్యూగల్ పంపు తయారు చెయ్యడం, దానిని కేంద్రం ప్రభుత్వం అన్ని కోణాల్లో పరిశీలించి రైతులకు,గృహ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని సర్టిఫికెట్ జారిచేస్తూ పేటెంట్ హక్కులు కూడా జారీ చేసిందని,ఈ పంపుసెట్ 5.7 కిలోల బరువుతో తక్కువ ధరలకే వినియోగదారుల కి అందుతుందని,విద్యుత్ వాడకం కూడా తగ్గుతుందని, అన్ని వాతావరణ పరిస్థితిలకు తట్టుకోగలిగే గొప్ప పంపు ని రామారావు తయారు చేసారని,విద్యుత్తు ప్రమాదాలకు దూరంగా ఉండే ఈ పంపు ప్రస్తుత పరిస్థితుల్లో సన్న, చిన్నకారు,రైతులకు,గృహ అవసరాలకు అవసరమని,తనకున్నా సృజనాత్మకతో గొప్ప పంపుని తయారు చేసారని భీశెట్టి కొనియాడారు ఈ కార్యక్రమంలో పౌర వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు పాల్గొన్నారు

## పి4 సర్వే నుంచి మినహాయించాలి



సీతానగరం , మార్చ్ 7 మేజర్ న్యూస్.....

పి4 సర్వే నుంచి సచివాలయ ఏఎన్ఎం లకు మినహాయింపు ఇవ్వాలని సీతానగరం . పెద్దంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామ సచివాలయ ఏఎన్ఎంల ఎంపీడీవో పి త్రివిక్రమరావు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ పరంగా ఇప్పటికీ అనేక రకమైన సర్వేలు చేస్తున్నామని అలాగే గ్రామ సచివాలయ పరిధిలో అనేక రకాల సర్వేలు చేస్తున్నామని ఈ సర్వేలతో ఆరోగ్య రకమైన సమస్యలు కూడా మానసిక సమస్యలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు అంతే కాకుండ రెండు శాఖల మధ్య పనులు ఏకకాలంలో చేయాలని అధికారులు ఒత్తులు చేయడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు ఏదైనా ఒక శాఖ పరమైన పని చేయడమంటే చేయగలమని ఏకకాలంలో రెండు రకాల పనులు చేయడము కష్టమని అలాగే కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా రకరకాల సర్వేలతో వేధింపులక గురి చేస్తున్నారని పరు ఆవేదం వ్యక్తం చేశారు ఆరోగ్యశాఖ సంబంధించి సర్వేలు జరుగుతున్నాయని ఈ సర్వేలో మీనా హింప్ ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు బి రమాదేవి ఈ ఇందిరా రవణమ్మ గౌరీ తోపాటు అన్ని సచివాలయ ఏఎన్ఎంలు పాల్గొన్నారు

## గరుగుబిల్లి సర్పంచ్ ఇందుమతికి ఘన సన్మానం

### -సర్పంచ్ కలిశెట్టి ఇందుమతిని సన్మానించిన సాయినికేతన్ హైస్కూల్ యాజమాన్యం -సర్పంచ్ ఇందుమతికి శాలువ కప్పి



### సన్మానించిన పెద్దింటి ప్రసన్నకుమారి తదితరులు -పాల్గొన్న సదాశివరావు, శ్రీనువాస రావునాయుడు, శ్రీధర్, లీలాప్రసాద్ లు

గరుగుబిల్లి, మార్చి 7,మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని శ్రీసాయి నికేతన్ హైస్కూల్ యాజమాన్యం స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతిని ఘనంగా సన్మానించారు. శ్రీసాయి ని కేతన్ హైస్కూల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సభను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈకార్యక్రమంకు సర్పంచ్ ఇందు మతి హాజరైన నేపథ్యంలో శ్రీ సాయి నికేతన్ హైస్కూల్ యాజ మాన్యం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈమేరకు సర్పంచ్ ఇందుమతికి పాఠశాల ఉపాధ్యా యులు పెద్దింటి ప్రసన్నకుమారి తది తరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో శ్రీసాయి నికేతన్ హైస్కూల్ యాజ మాన్య ప్రతి నిధులు పక్కి సదా శివరావు, పెదిరెడ్డి శ్రీనివాసరావు నాయుడు, పెద్దింటి శ్రీధర్ ,చిగురు వలస లీలాప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పత్తిగూల నారా యణదాసు, తదితరులు పాల్గొన్నా రు.

## ఈనెల 15న గరుగుబిల్లిలో వినియోగదారుల సదస్సు

### -మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సదస్సు -డి ఈ ఓ డాక్టర్ నల్ల తిరుపతి నాయుడును ఆహ్వానించిన వినియోగదారుల ఫోరం సభ్యులు -వినియోగదారుల ఫోరం అధ్యక్షులు పెంటపాటి సూర్యారావు...

గరుగుబిల్లి,మార్చి 7,మేజర్ న్యూస్:





ఈనెల 15న అంతర్జాతీయ విని యోగదారుల దినోత్సవం సంద ర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని వినియోగదారుల ఫోరం అధ్యక్షులు పెంటపాటి సూర్యరావు, ప్రధాన కార్యదర్శి మాన్యం రామకృష్ణలు తెలిపారు. ఈనెల 15వ తేదీన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అంత ర్జాతీయ వినియోగదారుల దినోత్స వం సందర్భముగా నిర్వహించనున్న సదస్సుకు శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతినాయుడుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సదస్సుకు పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు, జిల్లా తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు, జిల్లా శానిటరీ అధికారులను ఆహ్వానిం చడం జరిగిందని వినియోగదారుల ఫోరం అధ్యక్షులు పెంటపాటి సూర్య రావు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, వినియోగదారుల ఫోరం ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పిన్నింటి ఈశ్వరరావు, నల్ల మధు సూదనరావు, శ్రీనివాసరావు, సన్యా సినాయుడు, అమలాపురం తవిటి రాజు, తదితరులు పాల్గొన్నారు

## పేదలందరికీ ఇళ్లస్థలాలు అందేవరకూ పోరుబాట




నెల్లిమర్ల, మార్చి 7, మేజర్ న్యూస్:

పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందేవరకూ సిపిఐ పోరుబాట సాగిస్తామని పార్టీ మండల కార్యదర్శి మొయిద పాపారావు అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీలో శుక్రవారం ఆయన ఇంటింటికి వెళ్లి దరఖాస్తులు నింపి అందజేశారు. ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు స్థలం, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నగరపంచాయతీలో 1400 మంది పేదలకు నివాసయోగ్యం కాని స్థలంలో ఇళ్లపట్టాల ఇచ్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వారందరికీ నివాసయోగ్యమైన స్థలంలో పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కాళ్ల అప్పలసూరి పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



బాడంగి, మార్చి 7, మేజర్ న్యూస్:

బాడంగి జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులందరూ కలసి శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయినులు తెంటు వెంకట లక్ష్మి, శారద, కళ్యాణి, విజయమ్మ, నారెమ్మ,హసీనా,పద్మ వీరితో పాటు పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు,స్వీపర్లను కూడా ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి 8న జరుపుకుంటారని మన సమాజంలో స్త్రీ పాత్ర వెలకట్టలేనిదని,నేడు స్త్రీలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా అభివృద్ధి పదంలో నడుస్తున్నారని ఇక్కడ పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయినులు పిల్లలకు విద్యాబుద్దులు నేర్పటంలో విశేషమైన కృషి చేస్తున్నారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు వైద్య విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి




చీపురుపల్లి మార్చి 7 మేజర్ న్యూస్:

గరివిడి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు ఇచ్చే స్టై ఫండ్ పెంచాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేసింది. గత కొద్ది రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం దశ దశలుగా పోరాటం నిర్వహిస్తున్న వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటానికి భారత విద్యార్థి ఫెడరేషన్ శుక్రవారం సంపూర్ణ మద్దతు తెలియజేసింది. వారి డిమాండ్ల సాధనకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేష్ విద్యార్థులకు మద్దతు తెలుపుతూ వారితో మాట్లాడారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యాల ఫలితంగా వెటర్నరీ విద్యార్థులు వీధిన పడ్డారని విమర్శించారు. అన్ని ఆరోగ్య సంబంధిత విద్యారంగాల్లో పీజీ, పి హెచ్ డి విద్యార్థులకు రూ.25 వేల నుంచి 65 వేల వరకు స్టై ఫండ్ ఇస్తున్నారని, వెటర్నరీ విద్యార్థులకు కేవలం రూ .ఏడు వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. పశువుల రక్షణలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న పశువైద్య విద్యార్థులకు కూడా అధిక మొత్తంలో స్టైఫండ్ ఇచ్చి వారి విద్యకు తోడ్పడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యపై పోరాటం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. గతంలో హామీ ఇచ్చిన మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం త్వరితగతిన పరిష్కారం చేయని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పోరాటం ఉదృతం చేస్తామని దీనికి రాష్ట్ర విద్యా యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వెంకీ, జిల్లా సహాయ కార్యదర్శి ఈ వంశీ, జిల్లా కమిటీ సభ్యుడు సి హెచ్ రమణ, చీపురుపల్లి మండల కమిటీ సభ్యులు మధు, జగదీష్, నాని, నీలిమ, చైతన్య, సాయి, శ్రీలత లు పాల్గొన్నారు.

## బాడంగి పాత విమానాశ్రయం రన్వే పరిశీలన





బాడంగి, మార్చి 7, మేజర్ న్యూస్:

రెండు వ ప్రపంచ యుద్ధం కాలంలో బ్రిటీష్ వారు సుమారుగా 200 ఎకరాల్లో విమానాశ్రయం రన్వేను నిర్మించారు కాలక్రమాన రన్వే మరుగున పడిపోయింది దాని అభివృద్ధి కోసం గతంలో పలుమార్లు అధికారులు వచ్చి చూసి వెళ్లిపోయారు కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారుగా నాలుగు నెలల క్రితం ఎన్ డి ఏ అధికారులు వచ్చి చూసి వెళ్ళిన తర్వాత మరలా శుక్రవారం విశాఖపట్నం కు చెందిన ఎన్ డి ఏ అధికారి జూనియర్ మేనేజర్ చైతన్య బొబ్బిలిఆర్డిఓ రామ్మోహన్ రావు బాడంగి తాసిల్దార్ సుధాకర్ లతో కలిసి పాత విమానాశ్రయం రన్వే ను పరిశీలించారు నేవీ రక్షణ శాఖకు సంబంధించిన ఆయుధ కర్మాగారమును ఇచ్చట నిర్మించి ఆయుధాలను నిల్వచేసి భద్రపరచడానికి ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుందా? లేదా? అని ఉన్నత అధికారులతో కలిసి చర్చించి ప్రభుత్వానికి గతంలో నివేదికలు పంపించారు దీనిపై ప్రభుత్వము అనుకూలంగా ఉన్నట్లు సమాచారం అదే నిజమైతే పూర్తిగా ప్రభుత్వం అంగీకారం తెలిపినట్లైతే అధికారులు అంచనా ప్రకారం 1800 ఎకరాలు భూమి అవసరం ఇప్పటికే సుమారుగా 200 ఎకరాల పాత విమానాశ్రయం రన్వే నిర్మించి ఉన్నది మరియు 112 ఎకరాలు ప్రభుత్వ భూమి కూడా ఉన్నది వాటిని మినహాయించుగా మరో 1500 ఎకరాలు భూమి కావలసి ఉన్నది రన్వే కు చుట్టుప్రక్కల గల మల్లంపేట, పూడి వలస, పాల్తేరు, కోడూరు, ముగడ, రామచంద్రపురం గ్రామాలకు చెందిన భూమిని సేకరించడం జరుగుతుందని ఆయా గ్రామాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆయా గ్రామాల పరిధిలో ఉన్న భూమిని మాత్రమే సేకరించడం జరుగుతుంది దీనిపై ప్రజల్లో భిన్న అభిప్రాయాలు ఉన్నాయి దశాబ్దాల తరబడి పాత విమానాశ్రయం రన్వే వృధాగా పడి ఉండడం కంటే దీనిని నిర్మించడం వలన ఈ ప్రాంతం కొంతవరకైనా అభివృద్ధి చెందుతుందని మరి కొంతమంది ఈ నిర్మాణం వలన ఈ ప్రాంత ప్రజలకుఎటువంటి ప్రయోజనం ఉండదని అంతేకాకుండా విలువైన పంట భూములను రైతులు కోల్పోవాల్సి వస్తుందని ఈ నిర్మాణంతో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించడం ఏమి కూడా ఉండవని భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## పశు వైద్య విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి




చీపురుపల్లి మార్చి 7 మేజర్ న్యూస్:

గరివిడి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు ఇచ్చే స్టై ఫండ్ పెంచాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేసింది. గత కొద్ది రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం దశ దశలుగా పోరాటం నిర్వహిస్తున్న వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటానికి భారత విద్యార్థి ఫెడరేషన్ శుక్రవారం సంపూర్ణ మద్దతు తెలియజేసింది. వారి డిమాండ్ల సాధనకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేష్ విద్యార్థులకు మద్దతు తెలుపుతూ వారితో మాట్లాడారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యాల ఫలితంగా వెటర్నరీ విద్యార్థులు వీధిన పడ్డారని విమర్శించారు. అన్ని ఆరోగ్య సంబంధిత విద్యారంగాల్లో పీజీ, పి హెచ్ డి విద్యార్థులకు రూ.25 వేల నుంచి 65 వేల వరకు స్టై ఫండ్ ఇస్తున్నారని, వెటర్నరీ విద్యార్థులకు కేవలం రూ .ఏడు వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. పశువుల రక్షణలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న పశువైద్య విద్యార్థులకు కూడా అధిక మొత్తంలో స్టైఫండ్ ఇచ్చి వారి విద్యకు తోడ్పడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యపై పోరాటం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. గతంలో హామీ ఇచ్చిన మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం త్వరితగతిన పరిష్కారం చేయని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పోరాటం ఉధృతం చేస్తామని దీనికి రాష్ట్ర విద్యా యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వెంకీ, జిల్లా సహాయ కార్యదర్శి ఈ వంశీ, జిల్లా కమిటీ సభ్యుడు సి హెచ్ రమణ, చీపురుపల్లి మండల కమిటీ సభ్యులు మధు, జగదీష్, నాని, నీలిమ, చైతన్య, సాయి, శ్రీలత లు పాల్గొన్నారు

## ఈ నెల 23న ఉచిత వైద్య శిబిరం

భీమునిపట్నం, మార్చి 07, మేజర్ న్యూస్ :

భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23 ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు ఎర్రి నాయుడు శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో 23 వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రముఖ వైద్యులచే దంత, కంటి, కాన్సర్, పరీక్షలు నిర్వహించబడును. ఉచితంగా మందులు, కళ్లద్దాలు, అవసరమైతే ఆపరేషన్లు ఉచితంగా చేయించబడునని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం కార్యదర్శి మొకర నర్సింగ రావు, ఉపాధ్యక్షులు కదిరి జగన్నాథం, గుగ్గిళ్ల సాయి, సభ్యులు ముత్యాలరావు, గాడు ఆనంద్, ఎస్. మాధవ శాస్త్రి (మధు పంతులు ) తదితరులు పాల్గొన్నారు.

# .నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### - స్త్రీలు అన్ని రంగాల్లోనూ విజయం సాధించాలి. - ముఖ్య అతిథిగా చింతకాయల పద్మావతి.





నర్సీపట్నం మార్చి 7 మేజర్ న్యూస్:



నర్సీపట్నంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా చింతకాయల పద్మావతి ను మరియు ఇతరులను ఘనంగా సత్కరించారు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి శ్రీమతి చింతకాయల పద్మావతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “నేడు స్త్రీలు అన్ని రంగాల్లో ముందున్నారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. కృషి, పట్టుదలతో ముందుకెళితే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు. విద్యార్థినులు తమ కలలను సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలి” అని సూచించారు. సమాజంలో లింగ సమానత్వం కోసం అందరూ కృషి చేయాలి. మహిళలు పురుషులతో సమానంగా అన్ని హక్కులు పొందేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. కళాశాల విద్యార్థులకు ఉపయోగపడేలా వెండింగ్ మిషన్, బర్నింగ్ మిషన్ అందజేస్తానని ఆమె ప్రకటించారు. అంతేకాకుండా, నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ ఆడియో సిస్టమ్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి రేవతమ్మ మాట్లాడుతూ, “బయటి ప్రపంచంలో, ముఖ్యంగా పని ప్రదేశాల్లో మహిళలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. స్వీయరక్షణకు సంబంధించి అవగాహన పెంచుకోవాలి” అని విద్యార్థులకు సూచించారు. నర్సీపట్నం గైనకాలజిస్ట్ డాక్టర్ పి. వందన మాట్లాడుతూ, “స్త్రీలు ఆత్మస్థైర్యంతో జీవించాలి. ఆరోగ్య పరంగా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి” అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాజు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్. కృష్ణ కళాశాలలో విద్యార్థినులకు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు, రంగవల్లుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

## మూలపేటలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు- ఎమ్మెల్యే సుందరపు సహకారంతో

మునగపాక మార్చి 7 మేజర్ న్యూస్



మండలంలో మూలపేట గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగాలమ్మ తల్లి, గుడి దగ్గర చాలా రోజులు నుంచి ట్రాన్స్ ఫార్మర్, సమస్య గా మారింది, ఈ ట్రాన్స్ ఫారం ని పక్కన వేరే ప్రదేశం లో పెట్టించాలని గ్రామ ప్రజలు మరియు భక్తులు..మూలపేట పంచాయతీ కూటమి నాయకులు కాండ్రేగుల గాంధీ ఆధ్వర్యంలో ఆర్ఇసిఎస్ సెక్షన్ ఆఫీస్ లో డి ఇ కు వినతిపత్రం అందజేశారు. స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ద్వారా ఫోన్ లో మాట్లాడించడం జరిగింది, వెంటనే అధికారులు స్పందించి, ఏ. ఇ ను రప్పించి,గ్రామం లో ట్రాన్స్ ఫారం ప్రదేశాన్ని పరిశీలించారు, ఈ విషయం పై ఉన్నత అధికారులు తో చర్చించి, తరలించడానికి అవసరమైన సామాన్లు,మరియు కొలతలు, అంచనా వేయంచి,తెలియజేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆవకాలవ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు( జెకె బ్రదర్స్)ఆడారి జనార్దన్ రావు, కాండ్రేగుల నానీ, శరగడం నాగేశ్వరావు,కాండ్రేగుల ఈశ్వరఅప్పారావు, ఆడారి కాశీరావు, భీశెట్టి నాగేశ్వరావు,శరగడం గంగరాజు,భీశెట్టి మధుసూధనరావు, ఆడారి శంకరరావు,శరగడం పైడిరాజు, కాండ్రేగుల లక్ష్మణరావు, శరగడం ఋషి కుమార్,మరియు గ్రామ పెద్దలు భీశెట్టి వీరునాయుడు,భీశెట్టి పైడికొండ కాండ్రేగుల రాము, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ఉల్లంఘించినస్కూల్ బస్సులకు జరిమానా.

### -రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగాతనిఖీలు.



అనకాపల్లి, మార్చి 7, మేజర్ న్యూస్:

పట్టణంలోని రింగ్ రోడ్, అనకాపల్లి వద్ద రవాణా శాఖ అధికారులతో కలిసి ట్రాఫిక్ పోలీసులు 15 స్కూల్ బస్సులపై శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీ సందర్భంగా కొన్ని బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను గుర్తించామన్నారు. దీనివల్ల 5 స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు జరిమానాలు విధించారు. పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి తనిఖీలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని, అన్ని విద్యా సంస్థలు తమ బస్సులను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో జిల్లా రవాణా శాఖ అధికారులు రమణ, గోపికృష్ణ, అమృత గ్రీష్మ, గీత కావ్యతోపాటు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్సై శేఖరం, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొండి

### -నేడే జాతీయ లోక్ అదాలత్ -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా



శ్రీకాకుళం, మార్చ్ 07, మేజర్ న్యూస్:

జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. మార్చి 08 ఉదయం 10గంటలకు జిల్లా మొత్తం మీద 18 బెంచీలు నిర్వహించనున్నామని దీనిని జిల్లాలో గల ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులు జిల్లా అంతటా చేయబడునన్నారు. దీనిలో రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, మోటార్, యాక్సిడెంట్, ఎన్ఐ యాక్ట్, మాట్రిమోనియల్, ఎక్సైజ్ కేసులు మొదలగు రాజీపడదగ్గ కేసులను ఈ జాతీయ లోక్ అదాలతో రాజీ చేసుకుని ఆపీలు లేని తీర్పుని పొందగలరని సూచనలు ఇచ్చారు.

## 9,10 న తెలుగు రాష్ట్రాల వయోజన విద్య విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సదస్సు

### - అక్షరాస్యతే సాంఘిక చైతన్య%శీ - ప్రముఖుల రాకతో ఏయూ లో భారీ ఏర్పాట్లు.. విశ్రాంతి డిప్యూటీ డైరెక్టర్ ఏ నాగేశ్వరరావు వెల్లడి

అక్కయ్యపాలెం మార్చి 7 మేజర్ న్యూస్



ఈ నె ల 9,10 తేదీల్లో తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ వయోజన విద్య విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సదస్సు ను ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణం ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ హాల్ నెంబర్ :1 లో రెండు రోజులు పాటు సదస్సును ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వహణ కమిటీ కన్వీనర్, విశ్రాంతి డిప్యూటీ డైరెక్టర్ ఏ నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఉభయ రాష్ట్రాలకు చెందిన వయోజన విద్య విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు , వివిధ హోదాలో పని చేసిన విశ్రాంతి ఉద్యోగులు హాజరవుతున్నారని అన్నారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రం నుంచి సుమారు1500 మంది ఉద్యోగులు కుటుంబాలతో ఆత్మీయ సదస్సుకు రానున్నారు. ఈ సమ్మేళనానికి భారీ ఎత్తున ఏర్పాటు చేశామని నాగేశ్వరరావు తెలిపారు. మీడియా సమావేశంలోమాజీ డైరెక్టర్ ఎం అమ్మాజీ రావు , పి కుర్మేశ్వరరావు , వి శేషు కుమార్ పాల్గొన్నారు.

## విశాఖ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు...

మర్రిపాలెం, మేజర్ న్యూస్:

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోషిని అపరంజి కోరాటి ఐ.ఏ.ఎస్ (జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్) వి.ఎస్.ఈ.జెడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ సమాజంలో మహిళ ప్రాముఖ్యతను వివరించారు. నేటి సమాజం పురోగమనానికి స్త్రీలు పోషించిన పాత్ర గొప్పదని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా తమ ప్రతిభను చాటుకున్నామన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జి.సత్యనారాయణ మాట్లాడుతూ. పురాతన కాలం నుండి సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర గొప్పదని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న మహిళలందరికీ వివిధ రకాల క్రీడల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా,, జి.వి ప్రదీప్ వర్మ, పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ అభినందించి చైర్మన్ ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. మహిళలు ఈ సందర్భంగా వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవ వేడుకలు ఉమెన్స్ గ్రీవెన్ సెల్ డా,,కే.దయానా, కే.దివ్య పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ విద్యార్థినిలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## యూనిక్ హాస్పిటల్ లో హేమాటలజీ కేంద్రం ప్రారంభం



ఆరిలోవ, మార్చి 7, మేజర్ న్యూస్

సాధారణ,కాన్సర్ కు సంభంధించిన రక్త సంబంధిత వ్యాధులకు అతి సమర్ధవంతంగా మెరుగైన చికిత్స అందించడానికి ఆరిలోవ లో వున్న యూనిక్యూ అస్పత్రి హేమాటలజీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఎ.పి,ఒరిస్సా లో ఎక్కడా ఇంతవరకు లేని ఈ ప్రత్యేక కేంద్రం మహాత్మా గాంధీ కాన్సర్ హాస్పిటల్ శాఖ యూనిక్యూ లో హేమాటలజీ నిపుణుడు పద్మశ్రీ డాక్టర్ మామేన్ చా%శీ%ధి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటైన విలేకరుల సమావేశం లో డాక్టర్ మామేన్ చా%శీ%ధి మాట్లాడుతూ రక్త సంభంధిత వ్యాధులు ప్రజా ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు. ముఖ్యంగా సికిల్ సెల్,బీటా థా లసేమియా,లుకేమియా వంటి వ్యాధులకు తీవ్రంగా ప్రభాలుతున్నాయని వీటికి ఈ కేంద్రం సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని మహాత్మా గాంధీ కాన్సర్ హాస్పిటల్ ఎం డి డాక్టర్ మురళి కృష్ణ అన్నారు. ఈ కేంద్రం లో కార్- టి థెరపీ,టార్గెటెడ్ థెరఫీ,ఎముక గుజ్జు మార్పిడి,రక్త మార్పిడి ఉన్నాయన్నారు. విమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ సదాశివుడు మాట్లాడుతూ రాయవేళ్లూరు వంటి దూర ప్రాంతాలుకు వెళ్ళవసల్సిన అవసరం లేకుండా విశాఖ లో ఈ కేంద్రం అందుబాటు లోనికి రావడం ఎ పి,ఒడిసా వారికీ ఎంతగానో దోహటపడుతుందన్నారు.

## సామాజిక,పర్యావరణ సేవకులు లగుడుకు ఢిల్లీలో డాక్టరేట్ ప్రదానం.





**కే కోటపాడు, మార్చి, 7 (మేజర్ న్యూస్):-**

విశాఖకు చెందిన ప్రముఖ సామాజిక, పర్యావరణ సేవకులు, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు లగుడు గోవిందరావు గురువారం గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. న్యూఢిల్లీలోని ప్రధాన మంత్రి సంగ్రాలయంలోని నెహ్రూ ఆడిటోరియంలో పలువురు పార్లమెంటు సభ్యులు మేధావులు, ప్రముఖ బాలీవుడ్ సెలబ్రిటీల సమక్షంలో వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ కమీషన్ న్యూఢిల్లీ వారు లగుడు గోవిందరావు గత 15ఏళ్లుగా వివిధ రూపాలలో అందిస్తున్న సేవలను గుర్తించి దుశ్శాలువా కప్పి డాక్టరేట్ ను ప్రధానం చేసారు. ఈయన రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా,ఉత్తరాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షులుగా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, లగుడు ఫౌండేషన్ మరియు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గా అనేక సామాజిక ఉద్యమాలు, కమ్యూనిటీ ఉద్యమాలు, మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, కాలుష్య కారక పరిశ్రమల పోరాటాలు,సామాజిక పరమైన చైతన్య సదస్సులు వంటి అనేక అంశాలను పరిగణన లోకి తీసుకున్న వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ కమీషన్ న్యూ ఢిల్లీ వారు లగుడు గోవిందరావుకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం ఘనంగా సత్కరించారు. ఈయన సేవలను గుర్తించిన అనేక సంస్థలు ఇప్పటికీ నాలుగు గౌరవ డాక్టరేట్ లను ప్రధానం చేయగా తాజాగా న్యూ ఢిల్లీ వారు ఐదో డాక్టరేట్ ను ప్రధానం చేయడం పట్ల పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు, విశాఖ వాసులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## ఈపీడీసీఎల్ లో మహిళా దినోత్సవ వేడుకలు





**విశాఖపట్నం, మార్చి 7, మేజర్ న్యూస్ :**

మహిళలు అన్ని రంగాలలో అగ్రపధాన నిలుస్తున్నారని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ప్రసంశించారు. మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు తమ దైనందిన జీవితంలో గృహిణిగా, ఉద్యోగిణిగా విభిన్న పాత్రలు నిర్వర్తిస్తూ అటు ఇంటిని, ఇటు సంస్థను అగ్రపధంలో నిలుపుతున్నారని ప్రసంశించారు. సివిల్ సర్వీసెస్ తో పాటు పోటీ పరీక్షలన్నింటిలోనూ మహిళలే అగ్రభాగాన నిలుస్తూ ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నారన్నారు. సంస్థ లోని ఆఫీస్ అసిస్టెంట్ లలో కొంత మంది మహిళలను జెఎల్ఎం ట్రైనింగ్ కి కూడా పంపడం జరిగిందని, సంస్థ చేపట్టే తదుపరి రిక్రూట్మెంట్ లో మహిళలకు కూడా అవకాశం ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మహిళలు ఎల్లప్పుడూ మానసికంగానే కాకుండా శరీరకంగా, ఆరోగ్యంగా ఉండాలని, అందుకు మంచి ఆహార పద్ధతులు పాటించడం చాలా అవసరమని సూచించారు. సంస్థలో మహిళా ఉద్యోగిణుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సంస్థలో అగ్రభాగాన నిలిచిన ఆపరేషన్స్ డైరెక్టర్ వి.విజయలలిత, సీజీఎం లు డి.సుమన్ కళ్యాణి, బి.సులేఖరాణి, జీఎం లు ఎన్.పార్వతి, ఎం.విజయచాముండి, పి.శ్రీదేవి లను సీఎండీ, డైరెక్టర్లు సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డి.చంద్రం, బి.రామచంద్రప్రసాద్, వి.విజయలలిత, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.వి.రామకృష్ణప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.సుమన్ కళ్యాణి, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, అచ్చి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్. సీ లో ఫిర్యాదులు పరిష్కారం



**మునగపాక మార్చి 7 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక తహసిల్దార్ కార్యాలయంలో మండల లెవెల్ కోఆర్డినేషన్ మీటింగులో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు,తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, డిప్యూటీ తహసీల్దార్ వి శేషుబాబు ఆధ్వర్యంలో నాలుగు ఫిర్యాదులు పరిష్కారయ్యే విధంగా చేశారు, ఈ సందర్భంగా తహసిల్దార్ ఎస్ ఆది మహేశ్వరరావు మాట్లాడుతూ ఇరుపక్షవాదులు సమస్యను సున్నితంగా పరిష్కరించుకోవాలని, పంతాలకు పట్టింపులకు పోయి, కోర్టులు చుట్టూ తిరగడం, కుటుంబాల మధ్య మనస్పర్ధలు రావడం వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండి సమస్యలను పరిష్కరించుకొని ఇరుపక్ష వర్గాలు కలిసిమెలిసి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి పడాల్,సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు,రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## ప్రణాళిక ఉంటేనే లక్ష్యానికి చేరుకోవచ్చు

### -శక్తి, ప్రగతి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు- వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలకు సత్కారాలు




**శ్రీకాకుళం, మార్చి 07, మేజర్ న్యూస్:**

లక్ష్యం ఉంటేనే గమ్యానికి చేరుకోవచ్చునని పలువురు జిల్లా అధికారులు, విద్యావేత్తలు, వైద్యులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శక్తి ఎంపవరింగ్ ఉమెన్ అసోసియేషన్ (సేవ), శ్రీ ప్రగతి మహిళా మండలి కుటుంబ సలహా కేంద్రం, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 'విద్య, వైద్యం..భవిష్యత్తు ప్రణాళిక' అనే అంశంపై స్థానిక మహిళా కళాశాల ఆడిటోరియంలో అవగాహనా సదస్సు శుక్రవారం నిర్వహించారు. శక్తి అధ్యక్షురాలు పైడి రజని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన జిల్లాలోని మహిళా అధికారులు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వి.ఎస్.ఎస్.ఎల్.ప్రసన్న, జిల్లా బిసి సంక్షేమాధికారిణి అనురాధ, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె.కవిత, బిసి కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో ముందుకు సాగాలని, లక్ష్యానికి తగ్గట్టుగా పనిచేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శంకరనారాయణ, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కొంక్యాన మురలీధర్, ఏపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో రాణించే విధంగా విద్యార్థులను తమ చదువులు కొనసాగించాల న్నారు. రహదారి భద్రత గూర్చి మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు గంగాధర్, అమృతకుమారి, శిరీష వివరించారు. వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలకు ఉమాదేవి సేవా పురస్కారాలు శక్తి, ప్రగతి అధ్యక్షురాలు పైడి రజని, కోట సావిత్రమ్మ అందించి సత్కరించారు. భారతీయ నృత్యం నాగకన్యక శ్రీనివాస్, పరిమిళ హరిహర్, సంధ్యా చందన, స్నేహాంజలి, వర్షిత, న్యాయవాది తేజోమూర్తుల ఉమాదేవి, ఫ్యామిలీ కౌన్సిలర్ కోట సరోజ, గైనకాలజిస్ట్ డాక్టర్ కె.మాధురి, డెంటల్ సర్జన్ డాక్టర్ తంగి సౌజన్య, డాక్టర్ వినీల, విద్యారంగం నుంచి డోకల యశోద, సాయి శ్వేత, లలితారెడ్డి, తిరుమల రాణి, మేడపాటి అనిత, బెందాళం వరలక్ష్మీ, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు శ్రావణి, అంగన్వాడీ హెల్పర్ ఫాతిమా బేగం, మహిళా పోలీస్ ఫర్వీనాబేగం, డెల్అండం సంస్థ ట్రాన్సలేటర్ ఉప్పలపాటి నిర్మజ, ట్రిపుల్ ఐటీ మ్యూజిక్ లెక్చరర్ యామినీ కృష్ణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమ్మినేని ఉషారాణి, మణిశర్మ, కిల్లి మాధవి, టైలర్ అలుగోలు లక్ష్మీ క్రీడారంగం నుంచి నాగరత్నం, గృహిణి తేజేస్విలను సత్కరించారు. ప్రముఖ ఇంద్రజాలికలు శ్రీనివాసరాజు ఇంద్రజాల ప్రదర్శన, స్నేహాంజలి నాట్య ప్రదర్శన ఆహుతులను అలరించింది.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**శ్రీకాకుళం, మార్చి 07:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు శ్రీకాకుళం లో ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేఖ అధ్యక్షత వహించగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.ఆర్.రజిని, శ్రీకాకుళం ఆర్డీవో కె. సాయి ప్రత్యూష లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమాజంలోని ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించడం, ప్రోత్సహించడం ద్వారా మహిళా సాధికారత సాధ్యమౌతుందని సభాధ్యక్షులు డాక్టర్. సురేఖ పేర్కొన్నారు. డాక్టర్ కె.ఆర్ రజిని మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంటున్నారని, రాబోయే కాలంలో మరింత సాధికారత సాధించవలసిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఆర్డీవో సాయి ప్రత్యూష మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా నేటి సమాజానికి అనుగుణమైన, అవసరమైన అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలన్నారు. నేడు అనేక రంగాల్లో అవకాశాలు ఉన్నాయని కొత్త కోణంలో ఆలోచించి అటువైపుగా అడుగులు వేస్తూ నూతన మార్గాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్.ఆర్.హరిత, డాక్టర్. వై.పోల్ నాయుడు, కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయమైన భూ వివాదాలు,

### -భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు - మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీసుభాషిణి

**కశింకోట, మార్చి7 మేజర్ న్యూస్:**



న్యాయమైన భూ వివాదాలు, భూ సమస్యలు పరిష్కారానికి కమిటీ చర్యలు తీసుకుంటుందని మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీసుభాషిణి అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోమండలంలోని క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకే మండల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ వివాదాలు, భూ సమస్యలు తదితర అంశాలపై పోలీసులకు ముగ్గురు ఇరువర్గాలు అందిన ఫిర్యాదులను పరిశీలించి ఇరువర్గాలకు న్యాయం చేయడం కోసం ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వంగలపూడి రవి కుమార్, డిప్యూటీ తహసీల్దర్ కుమార్ స్వామి, ఎస్ఐ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత తోనే సమాజం అభ్యున్నతి.

### -సమాజ అభివృద్ధిలో మహిళలు పాత్ర అనిర్వచనీయం. -మహిళ సాధికారతకు ప్రాధాన్యత.-జిల్లాలో ప్రతీ మహిళ, మహిళ ఉద్యోగినులకు మహిళ దినోత్సవం శుభకాంక్షలు.-జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి.




**శ్రీకాకుళం,మార్చి 07, మేజర్ న్యూస్**

మహిళ సాధికారత తోనే సమాజం అభ్యున్నతి సాధిస్తుంది అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పేర్కోన్నారు.మార్చి 08 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని,జిల్లాలో జరగుతున్న మహిళ సాధికారత వారోత్సవాలు భాగంగా శుక్రవారం 80 అడుగుల రహదారి మార్గంలో బృందావనం ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం రూరల్,రెండవ పట్టణ పోలీస్ స్టేషను పరిధిలో ఉన్న మహిళ పోలీసులు, ఉమెన్ కానిస్టేబుల్, మహిళ పోలీసు సిబ్బందితో ముందుస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా ఎస్పీ జ్యోతీ ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ మహిళ,మహిళ ఉద్యోగినులకు మహిళ దినోత్సవం శుభకాంక్షలు జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళ సాధికారతకు జిల్లా పోలీసు శాఖ అధిక ప్రాధన్యత ఇస్తున్నామని, మహిళ సాధికారత వారోత్సవాలు భాగంగా గతవారం రోజుల నుంచి జిల్లాలో పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన,డెబెట్, చిత్రలేఖనం,ఓపెన్ హౌస్ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ప్రస్తుత సమాజంలో ఒక వ్యక్తి, కుటుంబాన్ని, వ్యవస్థనీ గౌరవ పదంలో నిలబట్టేది ఒక మహిళ వలనే సాధ్యపడుతుందని స్త్రీమూర్తి య్నెక్క గొప్పతనాన్ని కీర్తించారు.ప్రతీ విజయం వెనుకన మహిళ యొక్క భాగస్వామ్యం తప్పుక ఉటుంది అని ఆన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళ , చిన్నారాలు భద్రతకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఉమెన్ హెల్ప్ డెస్క్ ప్రతి పోలీసు స్టేషన్లో త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. తప్పు చేయనవరకు ప్రతి మహిళ నిర్భయంగా స్వేచ్ఛగా మి య్నెక్క సమస్యను తెలపాలని మీ కోసం హెూమ్ గార్డు నుంచి నాతో సహా జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా పోలీసు సేవలు అందించేందుకు అందుబాటులో ఉంటుంది అని పేర్కొన్నారు.క్షేత్ర స్థాయిలో పోలీసు సేవలను ప్రజలు లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతీ ఉద్యోగి పైన ఉందన్నారు. ప్రతి మహిళ విద్యార్థి చదువుకున్న భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళిక ప్రకారం భవిష్యత్ పునాదిని నిర్మించుకోవాలన్నారు. మహిళలు,విద్యార్థుల సురక్షిత ప్రయాణం కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ స్కాన్ ద్వారా ఆటో,ఆటో డ్రైవర్లు వ్యక్తిగత వివరాలు తెలుసుకుని విధంగా ఓ యాప్ నీ ఒక వారం రోజుల వ్యవధిలో లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు.మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబెర్ మోసాలు పై డయల్ 100,112,చైల్డ్ లైన్ 1098, సైబర్ 1930, సైబర్ మిత్ర వంటి టోల్ ఫ్రీ నెంబర్లు, సంబధిత పోలీస్ అధికారులు ను తక్షణమే సంప్రదించాలి అని పేర్కొన్నారు.మహిళలు మన కుటుంబాలకు, సమాజానికి వెన్నెముక వంటివారని,మహిళలు అన్ని రంగాలలో తమదైన ముద్ర వేస్తున్నారని, వారు రాజకీయాలు,వ్యాపార, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందు వరస అవకాశాలు ఉన్నాయని, మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. మహిళలు తెలివితేటలతో, నాయకత్వ లక్షణాలతో సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నారని, వారు తమ ధైర్యం, పట్టుదలతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు.మహిళలు మన దేశానికి,మన సమాజానికి ఎంతో ఖ్యాతి తెస్తున్నారని, మనకు ఎప్పుడూ ఆదర్శంగా నిలుస్తున్నారని,మనం వారందరినీ గౌరవించే బాధ్యత ప్రతీ ఒక్కరు పైన ఉందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గుర్తు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది మహిళ సాధికారత, సమానత్వం, హక్కులు తదితర అంశాలపై వారి అభిప్రాయాలను తెలిపారు.అనంతర వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో మహిళ ఉద్యోగాలు అందరూ ఉత్సహంగా పాల్గోన్నారు, వీరందరికీ జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ, టౌన్ డీఎస్పీ వివేకానంద, సీఐలు పైడిపు నాయుడు, ఈశ్వరరావు, నాగ రాజు,త్రినేత్రి ఎస్సైలు, హరికృష్ణ, జనార్ధన్ ,లక్ష్మి, చంద్ర కళ,మహిళా పోలీసులు మరియు మహిళ పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన హెూంగార్డు కుటుంబానికి చేయూతగా నగదు చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి..



**శ్రీకాకుళం, మార్చి 07, మేజర్ న్యూస్:-.**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు బుక్కా నాగరాజు కుటుంబానికి ఆర్థిక చేయూతగా నగదు చెక్కును జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. శ్రీకాకుళం జిల్లా హెూంగార్డు విభాగము చెంది, జిల్లా పోలీసు కార్యాలయంలో హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన హెూంగార్డు నాగరాజు సతీమణి పద్మాజా నకు సహచర హెూంగార్డు ఉద్యోగులు అందరు కలిసి ఆర్థిక సహాయంగా స్వతహాగా ఇచ్చిన సుమారు 4.10 లక్షల నగదు చెక్కును జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా అందజేసారు. జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులను పరమర్శించి, ధైర్యంగా ఉండాలన్నారు.నాగరాజు అకాల మరణం బాధాకరమని,కుటుంబ సభ్యులకు ఏటువంటి సమస్య, అవసరం ఉన్న యెడల పోలీసు శాఖ అండగా,ఎల్లవేళలా తోడుగా ఉంటుంది అని అన్నారు. సమస్యలు ఉన్న నేరుగా నన్ను సంప్రదించవచ్చునని ఎస్పీ భరోసా కల్పించారు. విధులు నిర్వర్తిస్తూ మరణించిన లేదా రిటైర్మెంట్ పొందిన హెూంగార్డుల కుటుంబ సభ్యులకు జిల్లాలో పనిచేస్తున్న తోటి హెూంగార్డులు అందరు కలిసి ఇటువంటి సమయంలో ఆర్థిక చేయుతగా అండగా ఉండటం అభినందనీయమని ఆన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ. సి.హెచ్. గోపినాథ్,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి.రమణ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అందరం జనరిక్ మందులే వాడుదాం



శ్రీకాకుళం, మార్చి 07 , మేజర్ న్యూస్:

అందరం జనరిక్ మందులే వాడుదాం అని, భారతీయ ప్రధానమంత్రి జన్ ఔషది పరియోజన పథకం క్రింద ఏర్పాటుచేసిన జన ఔషది కేంద్రాలు జిల్లాలో మరిన్ని ప్రారంభం కావాలని, తద్వారా అతితక్కువ ధరకే నాణ్యమైన మందులు అందుబాటులోకి వస్తాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి. బాల మురళీకృష్ణ ఆకాంక్షించారు.కార్యక్రమంలో శుక్రవారం రెడ్ క్రాస్ సంస్థ మరియు ఫార్మాస్యూటికల్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం స్థానిక రెడ్ క్రాస్ సంస్థ కార్యాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్ఓ ముఖ్యఅతిథిలుగా పాల్గొని రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ తో కలిస మాట్లాడుతూ జన్ ఔషది కార్యక్రమం ద్వారా ప్రముఖ కంపెనీలు తయారుచేసే మందులు, సర్జికల్ ఐటమ్స్ అతి తక్కువ ధరలకే నాణ్యమైనవి లభిస్తాయని, దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామాన్యులకు కూడా ఔషదాలు అందుబాటులో ఉండేలా భారత ప్రధాని ప్రధానమంత్రి భారతీయ జన ఔషది పరియోజన పథకం ప్రారంభించారని గుర్తుచేసారు. 2008లో ప్రారంభమైన ఈ పథకం జిల్లాలో 7 కేంద్రాల ద్వారా ఔషదాలు అందించడం జరుగుతుందని, తద్వారా పేదలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని అన్నారు. జిల్లాలో జన్ ఔషది కేంద్రాలు ఉండటం సంతోషకరమని, మరిన్ని కేంద్రాలు జిల్లాలో ఏర్పాటుకావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. జన్ ఔషది పథకంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. బి.జె పి జిల్లా అధ్యక్షులు సిరిపురపు తెజేశ్వర రావు మాట్లాడుతూ జన్ ఔషది దివాస్ నేటికీ 6 వసంతాలు పూర్తి చేసుకుంటున్న శుభతరుణమని, జన్ ఔషది సేవలు ద్వారా ప్రజలకు మరింత స్వస్తత కలిగించాలని, నాణ్యమైన మందులు అందరూ వినియోగించుకోవాలని ఆయన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారితో మాట్లాడి మరిన్ని మందులు అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తానన్నారు. జన్ ఔషది పథకంపై ప్రజలకు అవగాహనా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నరసింహా కిషోర్, డ్రగ్స్ ఏడి ఎం.చంద్రరావు, రాష్ట్రీయ స్వాస్థ్య కార్యక్రమం నోడల్ అధికారి రాజేష్, రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ పి.జగన్మోహన్ రావు, రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె చెన్నకేశవ రావు, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, నిక్కు అప్పన్న, బి. చిన్మయిరావు, కళ్యాణ్, పి వైకుంఠ రావు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయకర్తలు కె.సత్యనారాయణ, జి.రమణ,పెంకి చైతన్య, బిజెపి సభ్యులు బిర్లింగి ఉమామహేశ్వర రావు, అట్టాడ రవిబాబ్జి, చల్లా వెంకటేశ్వర రావు, మేనేజర్లు గుణాకరరావు, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు. కె శ్యాంసుందర్ రావు, కె.నర్సింగరావు, ఫార్మాసిటిక్స్ భాగ్యభారతి, శ్రావణి, రెడ్ క్రాస్ సంస్థ వాలంటీర్లు, జూనియర్ రెడ్ క్రాస్ సంస్థ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధి వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయంలో

## -ఘనంగా ప్రారంభమైన టెక్ ఫెస్ట్ లి



శ్రీకాకుళం , మార్చి 07, మేజర్ న్యూస్:

రాజీవ్ గాంధీ విజ్ఞానిక విశ్వవిద్యాలయం (%=+ఖఖు%) శ్రీకాకుళంలో జాతీయ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్( టెక్నివర్స్ 2%౨%25) జాతీయ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్( టెక్నివర్స్ 2%౨%25) ఘనంగా ప్రారంభించారు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆచార్య విజయ్ కుమార్ స్టాల్స్ ని ప్రారంభించడం జరిగింది. టెక్నివర్స్ మార్చి 7 నుండి 9 తేదీలు లో 3 రోజులు జరగనున్నది. ఈ టెక్ని వర్స్ లో ఐ ఐ టి గువహతి, ఐ ఐ టి తిరుపతి, ఐ ఐ టి హైదారాబాద్, ఐ ఐ టి మద్రాస్, ఐ ఐ టి జోధ్పూర్, ఐ ఐ టి భువనేశ్వర్, ఇస్రో నుంచి ఎన్ ఐ టి నాగపూర్ ప్రొఫెసర్లు లెక్చర్స్ ఏఐ మీద, సెన్సార్ మీద, హైడ్రాలజీ మీద, మెకానికల్ బిహేవియర్ ఆఫ్ హై టెంపరేచర్ అల్లాయ్స్ మీద, విఎల్ఎస్ఐ, పవర్ ఎలక్ట్రానిక్స్ మీద, ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ టెక్ని వెర్స్ లొ డిపార్టుమెంటల్ వర్క్ షాప్స్, టెక్నికల్ క్విజ్, రోబోటిక్స్, టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ ఇలా 30 పైబడి ఈవెంట్స్ ఉన్నాయి. ఈ టెక్నివెర్స్ కి కన్వీనర్ గా గేదల రవి డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ మరియు సిహెచ్ తేజ కిరణ్ సివిల్ హెచ్ఓడి కొ- కన్వీనర్ గా ఉన్నారు. ఈ కార్యక్రమానికి డైరక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామ కృష్ణ, డీన్ అకడమిక్స్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ సి హెచ్ వాసు, అకౌంట్స్ ఆఫీసర్ కె మోహన రావు, మరియు డిపార్టుమెంట్ హెచ్ ఓ డి లు, ఉపాధ్యాయులు మరియు సహా ఉద్యోగులు, విద్యార్ధులు పాల్గొన్నారు

# పిల్లల ఆరోగ్య సంరక్షణకే ప్రాధాన్యత

## -బూరవెల్లి అంగన్‌వాడీలో కలెక్టర్ పర్యటన



శ్రీకాకుళం, మార్చి 7, మేజర్ న్యూస్:

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, గార ప్రాజెక్ట్ పరిధిలోని బూరవెల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రీ-స్కూల్ పిల్లలతో సరదాగా ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా, కేంద్రంలోని పోషణ కేంద్రం స్థితిని క్షుణ్ణంగా సమీక్షించి, మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ నీటిని స్వయంగా తాగి పరిశీలించి, నాణ్యతను నిర్ధారించారు. ఈ పర్యటనలో కలెక్టర్ పిల్లల ఆరోగ్య సంరక్షణ, పోషకాహార లోపం నివారణ తదితర అంశాలపై అంగన్వాడి కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. కలెక్టర్ వెంట ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ కూడా ఉన్నారు.

# బ్యాంకు అధికారులపై విచారణ చేపట్టాలని వినతి




డుంబ్రిగుడ, మార్చి 7, మేజర్ న్యూస్:-

బ్యాంకు అధికారులపై విచారణ చేపట్టి న్యాయం చేయాలని జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన మీ కోసం కార్యక్రమంలో కించుమండ గ్రామానికి చెందిన దుర్గమ్మ డ్వాక్రా సంఘ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. బ్యాంకు ఆవరణలో నిరసన వ్యక్తం చేసిన సభ్యులు పాడేరులో చేరుకుని జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. 25 ఏళ్లుగా పొదుపు చేస్తున్నారు. 2009లో బ్రిడ్జిలోన్ ద్వారా రూ.1లక్ష, బ్యాంకు లింకేజీ ద్వారా రూ.50వేలు సంఘ సభ్యులు రుణాన్ని పొందారు. పొదుపుతోపాటు తీసుకున్న రుణాన్ని దశల వారిగా చెల్లించేవారమని ఆ సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శి అమ్మి, సీతమ్మ తెలిపారు. కరోనా, సమయంలో పొదుపు, రుణాన్ని కట్టలేక పోవడం జరిగిందన్నారు. తెదేపా హయంలో పసుపు కుంకుమ, వైకాపా హయంలో అసరా ద్వారా సంఘ సభ్యుల ఖాతాలో రూ. 2 లక్షలు మేర జమ అయ్యిందన్నారు. వెలుగు అధికారులతో తీర్మాణం చేయించి ప్రభుత్వాలు జమ చేసిన నగదును తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్లడం జరిగిందని చెప్పారు. బ్యాంకు అధికారులు తీసుకున్న రుణం ఉందని సమాధానం చెబుతూ ఏడాదిగా బ్యాంకు చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరమే బ్యాంకు అధికారులపై విచారణ చేపట్టి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొవడం జరిగిందని వారు తెలిపారు.

# మహిళలకు బహుమతుల ప్రధానం



డుంబ్రిగుడ, మార్చి 7, మేజర్ న్యూస్:-

మండల కేంద్రం డుంబ్రిగుడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నేరనిరోధ సంఘం ఆధ్వర్యాన గిరిజన మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన గిరి మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు క్రిష్ణకుమారిని సేవలను అభినందిస్తూ శాలువను కప్పి సన్మానించారు. ఆ సంఘం కో-ఆర్డినేటర్ రవీంద్ర, శృతిపల్లవి, మహిళలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా




అక్కయ్యపాలెం మార్చి 7 మేజర్ న్యూస్

ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాల మేరకు, ఏపీఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపధ్యక్షురాలు శ్రీమతి లత గార్ల సూచన మేరకువిశాఖజిల్లా ఏపీఎంఎఫ్ కార్యవర్గ బృందం , అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తూ దీనికి ముఖ్య అతిథిగా గౌరవనీయులైన కమిషనర్ పోలీస్ గారైన మిస్సెస్ సువశ్రీ బాగ్చి పాల్గొన్నారు.ఆహ్వానించిన వారు కిరణ్ కుమార్ సురేష్ అధ్యక్ష కార్యదర్శులు ఏపీఎంఎఫ్ విశాఖపట్నం

# హాలో విజయనగరం.. ఛలో పిఠాపురం..

## పోస్టర్ ను ఆవిష్కరించిన జనసేన నాయకులు

## అవనాపు విక్రమ్, అవనాపు భావన



విజయనగరం టౌన్, మార్చి 7, మేజర్ న్యూస్:

ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు ఆహ్వానం పలుకుతూ శుక్రవారం విజయనగరం బాలాజీ నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డాక్టర్ అవనాపు భావన దంపతులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ దంపతులు మాట్లాడుతూ పిఠాపురంలోని చిత్రాడ లో జరిగే జనసేన అవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. హాలో విజయనగరం..ఛలో పిఠాపురం..అంటూ జనసేన కేడర్ ను ఆహ్వానిస్తూ ముద్రించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గ జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు. అనంతరం విజయనగరం నియోజకవర్గం కు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు నగరంలోని కోట, గంట స్ధంభం, ఎత్తు బ్రిడ్జ్ ప్రాంతాల్లో జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవ పోస్టర్ లతో ప్రచారం చేశారు.

# దోమల నియంత్రణకు ఫ్రైడే డ్రైడే చక్కనీ కార్యక్రమం



విజయనగరం కార్పోరేషన్, మార్చి 7, మేజర్ న్యూస్:

దోమల నియంత్రణకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం చక్కటి విధానమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఈరోజు అన్ని సచివాలయాల పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పట్ల సచివాలయ కార్యదర్శులు ప్రజలకు మరింత అవగాహన పరిచారు. ఇంటింటికి వెళ్లి నీరు నిల్వ ఉన్న పాత్రలను, కుండీలను శుభ్రపరిచారు. తద్వారా ప్రజలలో చైతన్యాన్ని నింపారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నాడు ఫ్రైడే డ్రైడ్ కార్యక్రమాన్ని ప్రజలందరూ అవలంబించాలని అన్నారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉన్నచోటే దోమలు వృద్ధి కేంద్రాలుగా తయారవుతాయని అన్నారు. కావున ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

# ఎమ్మెల్సీ గాదెను మర్యాద పూర్వకంగా కలిసిన గొట్టాపు



విజయనగరం టౌన్, మార్చి 7 మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఎన్నికై న గాదె శ్రీనివాసులు నాయుడు ని శుక్రవారం కొప్పుల వెలమ సంక్షేమ సాంఘం రాష్ట్ర నాయకులు బిసి సంక్షేమ సంఘాల జిల్లా కన్వీనర్ గొట్టాపు చిన్నంనాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాదె శ్రీని వాసుల నాయుడు విజయం సాధించారు. గాదె శ్రీనివాసుల నాయుడుని పూల బుకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గొట్టాపు చిన్నం నాయుడు మాట్లాడుతూ గాదె ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బీసీ ల అందరూ ఐక్యగా ముందుకు సాగాలన్నారు. బిసిలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు

## - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్.



విజయనగరం క్రైమ్, మార్చి 7, మేజర్ న్యూస్:

జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మార్చి 7న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే"నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలుపరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# వర్క్ ఫ్రమ్ హెూం ను పరిశీలించిన ఎంపిడిఓ: భాస్కర రావు.!

## -సర్వేను వేగవంతం చేయాలని ఆదేశాలు.!



మెరకముడిదాం మార్చి 7 మేజర్ న్యూస్.

మండలంలోని మెరకముడిదాం , సోమలింగాపురం, బుదరాయవలస, గ్రామాలలో జరుగుతున్న వర్క్ ఫ్రం హెూం కార్యక్రమముతో పాటు వివిధ రకాల ప్రభుత్వ పథకాల నిర్వహణ కోసం సచివాలయం సిబ్బంది చేస్తున్న చేస్తున్న విధానాన్ని ఎంపీడీవో గొర్లె. భాస్కరరావు శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుండి 50 సంవత్సరముల లోపు వయస్సు గల వారు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సంబంధిత రంగాలలో ఆసక్తి ఉన్నవారు ఇంటి దగ్గర నుండే పని చేసేటట్లు ఉద్యోగ కల్పన కల్పించే విధంగా ఈ సర్వేలో చర్యలు తీసుకోవడమే వర్క్ ఫ్రం హెూం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం ఈ సర్వే ను త్వరితగతిని పూర్తి చేయాలని సచివాలయం సిబ్బందిని ఎంపీడీఓ భాస్కర రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కంప్యూటర్ స్వచ్ భారత్ కోఆర్డినేటర్ చుక్క. శివ, మండల కంప్యూటర్ ఆపరేటర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలి



నెల్లిమర్ల, మార్చి 7, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల నగరపంచాయతీలో ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలని కమిషనర్ కె అప్పలరాజు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కింద ఉపయోగించు వస్తువులు ఇయర్ బడ్స్, బెలూన్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, పోర్కులు, చెంచాలు, కత్తులు, ట్రేలు, ఆహ్వాన పత్రాలు, 100 మైక్రాన్ల లోపు ఉంటే పివిసి బ్యానర్లు, అలంకరణ కోసం వాడే థర్మాకోల్ వంటి వస్తువులు విక్రయాలు పూర్తిగా నిషేధించినట్లు చెప్పారు. వీటిని వ్యాపారస్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ విక్రయించడం, కొనడం, వాడడం, నిల్వచేసినా చట్టప్రకారం జరిమానా విధించనున్నట్లు చెప్పారు. నేటి నుంచి పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలపై తనిఖీ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయడానికి వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# జిల్లాలో అభివృద్ధి పనులకు ఎం.పి.నిధులు కేటాయింపు

## -కలెక్టర్ తో ఎం.పి.కలిశెట్టి అప్పల నాయుడు భేటీ

**విజయనగరం బ్యూరో, మార్చి 07, మేజర్ న్యూస్ :**





విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పల నాయుడు శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఎం.పి.లాడ్స్ నిధులు విడుదలపై చర్చించారు. ప్రతిపాదించిన పనులన్నింటినీ వెంటనే చేపట్టేందుకు వీలుగా అవసరమైన అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా ఆదేశాలిస్తామని కలెక్టర్ చెప్పారు. అనకాపల్లి జిల్లా కె.డి.పేటలో స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు సమాధి వద్ద అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన ఎం.పి. నిధుల నుంచి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కోరిన మేరకు రూ.10 లక్షలు మంజూరు చేశామని, ఆ నిధులను అనకాపల్లి జిల్లా యంత్రాంగానికి పంపించాలని ఎం.పి. కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో చేపడుతున్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టాల్సిన పనులపై కూడా ఎం.పి. జిల్లా కలెక్టర్ తో చర్చించారు

# మారుమూల ఏజన్సీ ప్రాంతంలోని మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించిన పోలీసులు:

## -200మంది గిరిజన మహిళలకు ఉచితంగా మందులు పంపిణీ:





**బొబ్బిలి, మార్చి 7: మేజర్ న్యూస్:**

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆదేశాలతో వైద్య శిబిరానికి హాజరైన గిరిజనులకు భోజనాలు, మెరుగైన వైద్యం అందించడం జరిగిందని బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొబ్బిలి మండలం ఏజన్సీ ప్రాంతం అయిన ఎరుకందొరవలస గ్రామంలో శుక్రవారం మహిళా సాధికారత వారోత్సవాలు మరియు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మార్చి 7న మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి ప్రారంభించారన్నారు.ఈవైద్య సౌకర్యాలకు అందని మారుమూల 13 గిరిజన గ్రామాలకు వైద్యం అందించాలనే సంకల్పంతో మెగా వైద్య శిబిరాన్ని ఎరుకందొరవలస గ్రామంలో నిర్వహించామన్నారు. గిరిజన గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు, పిల్లలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, వారికి ఉచితంగా మందులను వైద్యులు అందజేసారన్నారు. ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల వైద్యులు అవగాహన కల్పించారన్నారు. బొబ్బిలి ప్రాంతంలో వైద్యం అందిస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య శిబిరంలో పాల్గొని, 200మంది గిరిజనులకు వైద్య సహాయాన్ని అందించారన్నారు.మెడికల్ క్యాంపుకు హాజరైన గిరిజనులకు ఉచితంగా మందులు, భోజనాలను బొబ్బిలి పోలీసులు సమకూర్చారన్నారు. గిరిజనులకు బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి, సిఐ సతీశ్ కుమార్ భోజనాలు వడ్డించి, గిరిజనుల మన్ననలు పొందారు.ఈ వైద్య శిబిరంలో బొబ్బిలి క్వీన్స్ ఎన్.ఆర్.ఐ., ఒమేగా, గవర్నమెంట్ ఆసుపత్రి వైద్యులు, ఆసుపత్రి వైద్యులు పాల్గొని, గిరిజనులకు వైద్య సేవలందించారు.డా.ఎం.ఎల్.అభినయ్ నాయుడు (జనరల్ మెడిసిన్), డా.టీ కే.సునీల్ (పిడియాట్రిక్స్), డా.కే.రోహిత (అంకాలనిస్ట్), డా.మౌనిక, డా.పి.రేణుకా దేవి (డెంటల్ సర్జన్), డా.రోజా (గైనకాలజిస్ట్), డా.సంతోషి (గైనకాలజీ), డా. వంశీ, స్థానిక మహిళా సెల్ ఉపాధ్యక్షులు సీహెచ్.శారద పాల్గొని, వైద్య శిబిరంలో సేవలందించారన్నారు.వాహన సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించి, పలువురు స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య సేవలందించే విధంగా జిల్లా పోలీసుశాఖ చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసి, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి సిఐ సతీశ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా సిర్లు ఎల్లమాంబ యాత్ర

**చీపురుపల్లి, మార్చి 7 మేజర్ న్యూస్ :**



పట్టణంలోని కస్పా వీధిలో వెలసిన శ్రీ సిర్లు ఎల్లమాంబ జాతర శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త అద్దూరి రామకృష్ణ సారథ్యంలో శుక్రవారం తెల్లవారుజాము నుండి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేకించి వేప చెట్టు ఆకులు, ఉలవలు, బియ్యం, వంటి పూజా సామాగ్రితో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# పి 4 సర్వే పక్కాగా చేయాలి:

## - మున్సిపల్ సిబ్బంది కి శిక్షణ:- మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి





**బొబ్బిలి, మార్చి 7: మేజర్ న్యూస్:**

పురపాలక సంఘ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు టాప్ బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో గల సెక్రెటరీ లందరికి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి ఆధ్వర్యంలో పి 4 సర్వేపై శిక్షణ శుక్రవారం ఇవ్వడమైనది. ఇందులో భాగంగా ప్రభుత్వం వారు సెక్రెటరీల లాగిన్ లోకి పంపిన ప్రీ పోల్డ్ డాటా ను వారి ఇంటికి వెళ్లి వారి అనుమతి తీసుకొని ఇల్లు, విద్యుత్ వినియోగం, ప్రభుత్వ ఉద్యోగం, ఆదాయం, భూమి వివరాలు వగైరా సేకరించి నమోదు చేయాలి. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలు పేదవారికి వచ్చే అవకాశం ఉంది. కావున సర్వేలో అందరినీ అప్లోడ్ చేయమని తెలియజేయడమైనది. తదుపరి ఇప్పటివరకు జరిగిన ఇంటి పన్నులు మరియు కొళాయి పన్నుల వసూళ్లపై సమీక్ష నిర్వహించి ఇంకనూ బకాయి ఉన్న బకాయి దారుల నుండి పన్నుల వసూళ్ల కొరకు ప్రత్యేక టీములుగా ఏర్పడి శతశాతం పన్నులు వసూళ్లు సాధించాలని తెలియజేశారు. ఈ నెల 8,9 తేదిలలో పురపాలక సంఘ కార్యాలయంలో పన్నులు వసూలు కౌంటర్ అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సత్వరమే పన్నులు చెల్లించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జగన్మోహన రావు, మేనేజర్ రాఘవాచార్యులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీలు అన్ని రంగాల్లోనూ ముందంజలో

## -ఎంపీడీవో ఎస్ రామకృష్ణ




**బాడంగి,మార్చి 7, మేజర్ న్యూస్:**

స్త్రీలు అన్ని రంగాల్లోనా రాణిస్తూ ముందంజలో ఉన్నారు అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను, మహిళా అధికారులను,సిబ్బందిని, పులువురు మహిళలు ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి స్త్రీలు అన్ని రంగాల్లో ముందున్నారని రాజకీయాల్లోనా, వైద్యం, విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, కళా రంగాల్లోన, మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటూ ముందంజలో ఉన్నారని ఆయన అన్నారు ప్రభుత్వాలు మహిళలకు పురుషులతో సమానంగా అన్ని హక్కులను పొందేలా చట్టాలను రూపొందించిందని వాటిని మహిళలు అంతా సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన అన్నారు. తల్లిదండ్రులందరూ పురుషులతో సమానంగా మహిళలను తీర్చిదిద్దాలని ఆలోచించే అవకాశాన్ని కల్పించాలని ఆయన అన్నారు ఇంటిలో ఉన్న మహిళలను ఏ విధంగా పురుషులు గౌరవిస్తున్నారో అదే విధంగా సమాజంలో ఉన్న మహిళలందరూ నీ కూడా గౌరవించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎం ఈ ఓ లు వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

## ఎస్ఐ వెలవల ప్రసాద్ రావు



**రామభద్రపురం మేజర్ న్యూస్**

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించినపాటలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెలమల ప్రసాదరావు హెచ్చరించారు స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం 22 గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల తగువులు మహిళపై అరాచకాలు ఎక్కువ అవుతున్నాయని అరికట్టేందుకు సచివాలయంలో ఉన్న మహిళా పోలీసులు తో ప్రత్యేక నిఘాఉంచమని ఆయన అన్నారు గ్రామాల్లో యువతీ మార్గ ద్రవ్యాలు పై ఎక్కువ దృష్టి సారిస్తున్నారని దీనినిఅరికట్ట ఎందుకు అందరూ సహకారం తో నిర్మూలిద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# అన్ని రంగాల్లో ఉత్తరాంధ్ర అభివృద్ధి: కిమిడి

**చీపురుపల్లి, మార్చి 7 మేజర్ న్యూస్:**



ఉత్తరాంధ్రా ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. తన నివాసంలో శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయన భోగాపురం వచ్చి ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులపై సమీక్ష చేశారని గుర్తు చేశారు. 2026 జూలై నాటికి ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు పూర్తవుతాయన్నారు. ఎయిర్ పోర్ట్ పూర్తయితే జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. విశాఖపట్నంలో ఐటీ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఆయన చొరవతోనే విశాఖలో టిసిఎస్, గూగుల్, ఇన్ఫోసిస్ కంపెనీలు ఏర్పాటవుతున్నాయని వివరించారు. విశాఖపట్నం ను ఐటిలో అద్భుతంగా అభివృద్ధి చేసేందుకు లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. దీనికి అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్రలోనే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటు పరిశ్రమల ఏర్పాటుకు అడుగులు వేస్తున్నారన్నారు. విశాఖకు మెట్రో ప్రాజెక్టుకు శత శాతం సాయం చేయాలంటూ కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కలిసి వినతిపత్రం అందజేశారన్నారు. మెట్రో ప్రాజెక్టును విశాఖపట్నం వరకే కాకుండా విజయనగరం, శ్రీకాకుళం వరకు తీసుకొస్తే మూడు జిల్లాలు కలిసిపోయి మరింత అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## -పార్టీ శ్రేణులకు జనసేన నాయకులు పిలుపు




**ఆమదాలవలస, మార్చి 7, మేజర్ న్యూస్**

జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని జనసేన పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, ఆమదాలవలస నియోజవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం చలో పిఠాపురం పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించిందన్నారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలో నిలిపిన 21 మంది అభ్యర్థులు ఘన విజయం సాధించారని, చంద్రబాబు సారథ్యంలో కొలువు తీరిన ప్రభుత్వంలో ఆ పార్టీ కీలక భాగస్వామి అయిందని వివరించారు. అలాంటి వేళ మార్చి 14న 12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా, పార్టీకి మరింత పటిష్టం చేస్తూ ఈ ఆవిర్భావ వేడుకలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాత్రుని పాపారావు, పైడి మురళీమోహన్, వీరగట్టపు బాల మురళి, అంపిలి విక్రం, పైడి సురేష్, పొన్నాడ బాలకృష్ణ, మజ్జి రాంబాబు, గేదల వాసు, మాకాన సతీష్, గొద్దు కోటేశ్వరరావు, నియోజవర్గం జన సైనికులు, నారీమణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ లేదా ఇతర ప్రాధాన్యత కలిగిన పోస్టు ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి

## -ఏకైక రాజధాని అమరావతికి తెలుగు శక్తి పోరాటం చేశా- తెలుగు దేశం పార్టీ సభ్యుడు, తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్




**ఆమదాలవలస, మార్చి 7, మేజర్ న్యూస్:**

తెలుగు దేశం పార్టీలో 2014 నుంచి ఎప్పుడూ కూడా టీడీపి అని చెప్పుకోలేదని, తెలుగు శక్తి పేరుతో గత వైసీపీ ప్రభుత్వం పై పోరు కొనసాగించానని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. పార్టీలు మారకుండా తెలుగుదేశం పార్టీ పట్ల విధేయతతో పని చేశానని పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కలిశానని తెలిపారు. ఎమ్మెల్సీ లేదా తగిన ప్రాధాన్యత గల స్థానం కేటాయించాలని విజ్ఞప్తి చేశానన్నారు. ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారని.. ముందు నుంచి కూడా తగిన స్థానం ఇస్తానని చెపుతూనే ఉన్నారని తెలిపారు. టీడీపి కోసం నిరంతరం పోరాటం చేసిన తాను చంద్రబాబు నాయుడు స్టాండింగ్ కు అనుగుణంగానే ఏకైక రాజధాని అమరావతి రాజధాని కోసం పోరాటం చేశానని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే మా నాన్న బి.వి.రామారావు ఆశయం కోసం కృషి చేస్తున్నానని, ఈ సందర్భంగా ప్రస్తావించారు. మరోవైపు తెలుగు శక్తి పేరుతో పరోక్షంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగించిన ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజాస్వామ్యబద్ధంగా యుద్ధం చేశానన్నారు. ఈ క్రమంలోనే తొమ్మిది పాటలను విడుదల చేసి వైసిపి దుర్మార్గాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ తొమ్మిది పాటలలో ఆరు పాటలను చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారన్నారు. మరో వైపు చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతికి, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసి జాతీయ స్థాయిలో గళం విప్పానని తెలిపారు. తెలుగు దేశం పార్టీ, చంద్రబాబు నాయుడు అభ్యున్నతికి వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. గత వైసిపి అరాచక పాలనను ఎండగడుతూ చేసిన పోరాటాలే చంద్రబాబు నాయుడు పై తెలుగు దేశం పార్టీపై తనకున్న నిబద్ధతకు ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. మరోవైపు ఎటువంటి కేసులు లేకుండా గత వైసిపి ప్రభుత్వాన్ని గడగడలాడించిన ఘనత తనకు మాత్రమే దక్కుతుందన్నారు. తెలుగు శక్తి అధ్యక్షుడి హోదాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించి ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేశానన్నారు. ఇదిలా ఉండగా తన కుటుంబంతోను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంచి అనుబంధ ఉందని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోడిపూడి దొరబాబు పాల్గొన్నారు.

## గ్రామాలలో వర్క్ ఫ్రం హెూం పై ఇంటింటి సర్వే



పోలాకి , మార్చి 07, మేజర్ న్యూస్:

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్క్ ఫ్రొం హెూమ్ సర్వే లో భాగంగా మబగా%శీ% సచివాలయంసిబ్బంది ఇంటింటికి వెళ్లి 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు ఆసక్తి ఉన్న వారి వివరాలు సేకరించడం జరిగింది సర్వే లో పంచాయతీ కార్యదర్శి :శోభారాణి వెల్ఫేర్ :షేక్ షబాని అగ్రికల్చర్అసిటెంట్ :రోజారత్నంవిలేజ్ సర్వేర్ :చల్ల మోహనరావు డిజిటల్ అసిటెంట్ :శ్రీనివాసరావు ఎనర్జీ అసిటెంట్ :లక్ష్మణ్ ఇంజినీరింగ్ అసిటెంట్ : జాహ్నవి గ్రామ సహాయకులు :గోపిపాల్గొన్నారు

## రాజీవ్ గాంధి వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయంలో

### -ఘనంగా ప్రారంభమైన టెక్ ఫెస్ట్లి



శ్రీకాకుళం , మార్చి 07, మేజర్ న్యూస్:

రాజీవ్ గాంధీ విజ్ఞానిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళంలో జాతీయ టెక్నో మేనేజ్మెంట్ ఫెస్ట్( టెక్నివర్స్ 2%ూ%25) జాతీయ టెక్నో మేనేజ్మెంట్ ఫెస్ట్( టెక్నివర్స్ 2%ూ%25) ఘనంగా ప్రారంభించారు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆచార్య విజయ్ కుమార్ స్టాల్స్ ని ప్రారంభించడం జరిగింది. టెక్నివర్స్ మార్చి 7 నుండి 9 తేదీలు లో 3 రోజులు జరగనున్నది. ఈ టెక్ని వర్స్ లో ఐ ఐ టి గువహతి, ఐ ఐ టి తిరుపతి, ఐ ఐ టి హైదారాబాద్, ఐ ఐ టి మద్రాస్, ఐ ఐ టి జోధ్పూర్, ఐ ఐ టి భువనేశ్వర్, ఇస్రో నుంచి ఎన్ ఐ టి నాగపూర్ ప్రొఫెసర్లు లెక్చర్స్ ఏఐ మీద, సెన్సార్ మీద, హైడ్రాలజీ మీద, మెకానికల్ బిహేవియర్ ఆఫ్ హై టెంపరేచర్ అల్లాయ్స్ మీద, విఎల్ఎస్ఐ, పవర్ ఎలక్ట్రానిక్స్ మీద, ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది. లఈ టెక్ని వెర్స్ లొ డిపార్టుమెంటల్ వర్క్ షాప్స్, టెక్నికల్ క్విజ్, రోబోటిక్స్, టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ ఇలా 30 పైబడి ఈవెంట్స్ ఉన్నాయి. ఈ టెక్నివెర్స్ కి కన్వీనర్ గా గేదల రవి డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ మరియు సిహెచ్ తేజ కిరణ్ సివిల్ హెచ్ఓడి కొ- కన్వీనర్ గా ఉన్నారు. ఈ కార్యక్రమానికి డైరక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామ కృష్ణ, డీన్ అకడమిక్స్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ సి హెచ్ వాసు, అకౌంట్స్ ఆఫీసర్ కె మోహన రావు, మరియు డిపార్టుమెంట్ హెచ్ ఓ డి లు, ఉపాధ్యాయులు మరియు సహా ఉద్యోగులు, విద్యార్థులు పాల్గోన్నారు

## జాతీయ విద్యా సదస్సు కు హాజరైన ప్రశాంత్.




కొత్తూరు మార్చి 07(మేజర్ న్యూస్

)నాగార్జున యూనివర్సిటీ గుంటూరు లో ఈ నెల 6, 7, తేదీల లో నిర్వహించిన జాతీయ సదస్సు కు శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం గూనభద్ర గ్రామానికి చెందిన విద్యాధికుడు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు.ఈ సదస్సు లో పాల్గొన్న ఆయన ఏడ్యుకేషనల్ పెర్స్పెక్టివ్స్ అండ్ రోల్ ఆఫ్ టీచర్ ఎడ్యూకేషన్ అనే అంశం పై ఆయన ప్రసంగించారు. సదస్సు లో తదుపరి కార్యక్రమంలో పాల్గొన్న యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు విద్యా విభాగం అధిపతి ప్రొఫసర్ బ్రహ్మజీ ప్రశాంత్ కుమార్ ప్రసంగానికి అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేశారు

## ప్రభుత్వ భూములను పరిరక్షించండి.

### -రాష్ట్ర రెవిన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా కలసి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే గోవిందరావు.





కొత్తూరు మార్చి 07(మేజర్ న్యూస్ )

పాతపట్నం నియోజకవర్గం లో విలువైన ప్రభుత్వ భూములు, దేవాదాయ, అటవీ భూములు ఆక్రమణలకు గురయ్యాయని వాటిని తొలగించేందుకు సమగ్ర సర్వే జరిపి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు రాష్ట్ర రెవిన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా ని సచివాలయం లో కలసి వినతి పత్రం అందజేశారు.విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని వాటిని రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్త్రీ శక్తి సాగర గర్భం: ఎంపీపీ



పార్వతిపురం రూరల్ మార్చి 7 (మేజర్ న్యూస్):

స్త్రీ శక్తి వేలకట్టలేనిదని ,అది సాగర గర్భం ఇలాంటిదని ఎంపీపీ శోభ రాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సిడిపిఓ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. స్థానిక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం అత్యంత కోలాహలంగా మహిళలు అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ మహిళలకు శక్తిని కొనియాడారు . స్త్రీమూర్తి సమాజంతో పాటు తన ఇంటికి ఎంతో మేలు చేస్తుందని మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు .ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేయడమే కాకుండా బాలిక విద్యను ప్రోత్సహిస్తున్నారని, అలాగే బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించారని వివరించారు.

## .ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ.



గుమ్మలక్ష్మీపురం, మార్చి 7 (మేజర్ న్యూస్).

పార్వతిపురం మన్యం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురం మండలం, దుడ్డుకల్లు పంచాయితీ పరిధిలోని పేద గిరిజన మహిళలకు సుమారు 300 దుప్పట్లను శుక్రవారం పంపిణీ చేశారు. జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ డాక్టర్ మంచుపల్లి శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాత్సవ చేతుల మీదుగా ఈ దుప్పట్లు, దోమతెరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దుడ్డుకలు సర్పంచ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణకు అంగన్వాడీ కార్యకర్తలు ఎనలేని సేవలు అందిస్తున్నారు :సి డి పి ఓ రంగలక్ష్మి



సీతంపేట మార్చి 7 మేజర్ న్యూస్ ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సీతంపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్వాడీ మినీ కార్యకర్తలు ఇరవై ఐదు గురు ,అంగన్వాడీలు ఐదుగురు,హెల్పర్స్ ఐదుగురు ,సూపర్వైజర్స్ నలుగురు మొత్తం యాభై మంది హాజరు అయ్యారు..వాళ్ల సేవలను గుర్తించి వారికి మెమొంటోలు అందజేయటం జరిగింది..ఈ సందర్భంగా సీడీపీఓ రంగలక్ష్మి మాట్లాడుతూ కార్యకర్తలను అలుపెరుగని సేవలను కొనియాడారు.తల్లి గర్భం దాలిచ్చిన నుండి నేటి వరకు బిడ్డకు 5 సంవత్సరాలు వచ్చేవరకు సేవలు చేస్తున్నారు అని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఈ కేంద్రాలపై నిరంతరం సేవలు అందిస్తున్నారు అన్నారు..పిల్లల యొక్క బరువులు ఎత్తులు చూసి తక్కువ బరువు ఉన్న పిల్లలను భాద్యతగా ఎన్ ఆర్ సి లకు పంపించటం .చదువు లేని కార్యకర్తలు కూడా చదువుకున్న వాళ్ల పిల్లల కన్నా అంగన్వాడీలు మిన్నగా సేవలు అందిస్తున్నారు అన్నారు .అంగన్వాడీ కార్యకర్తలు సరైన రీతిలో సేవలు అందించి ఆరోగ్యం విద్యా మెరుగు పడేలా చూడాలి అన్నారు..ఈ కార్యక్రమం లో సూపర్వైజర్స్ విస్సమ్మ,గౌరీ,లావణ్య,జియా ఉన్నీస్ బేగం,తదితరులు పాల్గొన్నారు..

## ప్రాణ - ఆస్థి నష్టాలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును తరిమేయండి.

### -కాంగ్రెస్ పార్టీ కురుపాం నియోజకవర్గం కోఆర్డినేటర్ చిన్నారావు.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 7, (మేజర్ న్యూస్).



కొమరాడ మండలంలో గల పాలెం, మాదలింగి గ్రామాలలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును తక్షణమే వేరే ప్రాంతాలకు తరలించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కురుపాం కాంగ్రెస్ పార్టీ కో - ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ, రైతులు వేల కొలది రూపాయలు పెట్టుబడి పెట్టి, చెమటోడ్చి పండించిన పంటలు పామాయిల్, మొక్కజొన్న,అరటి తోటలు ఏనుగుల గుంపు ధ్వంసం చేయుట మూలంగా,అపార నష్టానికి గురయ్యారని ఆందోళన వ్యక్త పరిచారు. జియ్యమ్మ వలస,గరుగుబిల్లి, కొమరాడ పరిసర ప్రాంతాలలోకి ఏనుగుల గుంపు విచ్చేసి గత ఏడు సంవత్సరాలుగా తిష్ట వేసి,ఈపాటికే 12 మంది ప్రాణ నష్టానికి గురి చేసి, రైతుల కంట కన్నీరు మిగిల్చేలా చేతికి వచ్చే పంటలను నాశనానికి ఒడిగడుతున్నా, ప్రభుత్వం గానీ, ప్రస్తుత పాలకులు గానీ నష్టనివారణ చర్యలు చేపట్టిన దాఖలాలే లేవని చిన్నారావు ఆగ్రహం వెలిబుచ్చారు.స్వయానా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ "కుంకీ" ఏనుగులను కర్ణాటక నుంచి రప్పించి,ఇక్కడి ఏనుగుల గుంపును తరిమి వేస్తామంటూ ఆవేశపూరితంగా చెప్పిన మాటలు ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. సరికదా ? ఆ మాటలు ఓ సినీ డైలాగ్ లా మిగిలి పోయాయని ఆయన ఎద్దేవా చేశారు. ఏనుగుల గుంపుతో మరింత ప్రాణ, ఆస్థి నష్టం వాటిల్లికముందే కట్టడి చర్యలు చేపట్టి, ఏనుగుల ధ్వంసం మూలంగా నష్టపోయిన రైతులకు "నష్టపరిహారం" చెల్లిస్తూ ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సిర్లిజాతరకు పోటెత్తిన భక్తజనం.



సీతానగరం మార్చి 7 మేజర్ న్యూస్ :

మండల కేంద్రంలోని దేవరవీధిలో శుక్రవారంనాడు జరిగిన సిర్లిపోతన్నజాతరకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో కిటకిటలాడింది. ఉదయంనుండి రాత్రివరకు జాతర కొనసాగింది. కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూలోనిలబడి భక్తులు దర్శనాలు చేసుకున్నారు.సిర్లిఎల్లమ్మ తల్లిజాతరకు సీతానగరం, చినబోగిలి పెదభోగిలి బుడ్డిపేట, లక్ష్మీపురం, బూర్జ తడితర గ్రామాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. గుడ్లు, ఉలవలు, బియ్యము, కొబ్బరికాయ, అరటిపళ్ళు తదితర పూజాసామాగ్రితో దర్శనం చేసుకోవడంవలన చర్మవ్యాధులు దరిచేరవని భక్తులు తెలిపారు. వివిధ గ్రామాలనుండి భక్తులతోపాటు యువతీ యువకులు, విద్యార్థిని విద్యార్థులు,చిన్నారులు పెద్దఎత్తున తరలిరావడంతో సీతానగరం కిటకిట లాడింది.జాతరలోబొమ్మలు,స్వీట్లు, ప్రసాదాలు,వివిధరకాలసామానులు కొనుగోలు చేసేందుకు జనాలు ఆసక్తి చూపించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రాజేష్ ఏ ఎస్ఐ శ్రీనివాసరావు, పోలిస్ సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.సీతానగరంతో పాటు అంటిపేటలోకూడా జాతర జరిగింది.

# కష్టపడి చదవండి..ఉత్తమ ఫలితాలు సాధించండి.

### -రావణ రాంభద్రాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ శ్యాం ప్రసాద్.





గుమ్మలక్ష్మీపురం/జీయ్యమ్మ వలస. మార్చి 7:(మేజర్ న్యూస్).



విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ అన్నారు. మండలంలోని రావాడ రామ భద్రాపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థి దశ లో పదో తరగతి కీలక మలుపుతిప్పనుందన్నారు. పరీక్షల్లో ఉత్తిర్ణ సాధించాలన్న తపనతో పాఠ్యాంశాలను అవలోకనం చేసుకోవాలని సూచించారు. కఠోర దీక్షతో కలలుగన్న లక్ష్యాన్ని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు.ప్రత్యేక తరగతుల నిర్వహణలో పాఠ్యాంశాల్లోని అనుమానాలను ఉపాధ్యాయుల వద్ద నివృత్తి చేసుకొని ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అక్కడ నుంచి కురుపాం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ అందిస్తున్న రెవెన్యూ సేవలపై ఆరా తీశారు. పి జి ఆర్ ఎస్, పి వో ఎల్ ఆర్, ఎమ్ ఎస్ ఎన్ ఈ సర్వే, మ్యుటేషన్ ల పరిష్కారం, పి - 4 సర్వే నిర్వహణ తీరు అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్ ఎస్ ఎమ్ ఈ సర్వే త్వరితగతిన పూర్తి చేసినందుకు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎమ్.రమణమ్మ, ఎమ్ పి డి ఓ ఉమా మహేశ్వరీ, ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస రావు , తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలి

**-ప్రధానోపాధ్యాయులు ఉదయ్ కిరణ్ వెల్లడి -ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు -శ్రీసాయి నికేతన్ హైస్కూల్లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ -పాల్గొన్న సదాశివరావు, శ్రీను వాసరావునాయుడు,శ్రీధర్, లీలాప్రసాద్ లు...**











**గరుగుబిల్లి ,మార్చి7,మేజర్ న్యూస్:**

విద్యార్థులు బాగా చదువుకుని ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మండల కేంద్రంలోని శ్రీ సాయి నికేతన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రొంపిల్లి ఉదయ్ కిరణ్ అన్నారు. శ్రీ సాయినికేతన్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సభను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భముగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శిం చిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజ మాన్య ప్రతిని ధులు పక్కి సదాశివరావు, పెదిరెడ్డి శ్రీనివాసరావు నాయుడు, పెద్దింటి శ్రీధర్ , చిగురువలస లీలాప్రసాద్, తోపాటు ఉపాధ్యాయులు ఇజ్జురోతు తాతినాయుడు, పెద్దింటి ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ డిఈఓ రాజ్ కుమార్ కు ఘన సన్మానం

**-ఎంఈఓ దత్తి అప్పలనాయుడు, ఎంఈఓ(2) కొండలరావులకు సన్మానం-సన్మానించిన సాయినికేతన్ హైస్కూల్ యాజమాన్యం - డిప్యూటీ డిఈఓకు శాలువ కప్పి సన్మానించిన సదాశివరావు, శ్రీనివాసరావు, శ్రీధర్, తదితరులు**







**గరుగుబిల్లి, మార్చి 7,మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని శ్రీసాయి నికేతన్ హైస్కూల్ యాజమాన్యం పార్వతీ పురం మన్యం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజ్ కుమార్ తో పాటు, మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, విద్యాశాఖ అధి కారి(2) కె కొండలరావులను, శుక్ర వారం ఘనంగా సన్మానించారు. శ్రీసాయి నికేతన్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సభకు డిఈవో రాజ్ కుమార్ తో పాటు మండల విద్యా శాఖ అధికారి దత్తి అప్పలనాయు డు, విద్యాశాఖ అధికారి(2) కె కొండలరావులు హాజరయ్యారు. ఈమేరకు డిప్యూటీ డీఈవో రాజ్ కుమార్, ఎం ఈ ఓ అప్పలనాయు డు, కొండలరావులకు శ్రీ సాయి నికేతన్ హైస్కూల్ యాజ మాన్యం ప్రతినిధులు ఘనంగా సన్మానిం చారు. ఈకార్యక్రమంలో శ్రీసాయి నికేతన్ హైస్కూల్ యాజ మాన్య ప్రతినిధులు పక్కి సదాశివరావు, పెదిరెడ్డి శ్రీనువాసరావునాయుడు, పెద్దింటి శ్రీధర్ ,చిగురువలస లీలా ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయు లు పత్తిగూల నారాయణదాసు, తది తరులు పాల్గొన్నారు.

# మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలి.

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ప్రిన్సిపల్ శ్రీ వరం, కురుపాం ఎంపీడీవో ఉమామహేశ్వరి**








**. గుమ్మలక్ష్మీపురం, జనవరి 7, (మేజర్ న్యూస్).**

నేటి సమాజంలో మహిళలు పురుషుల కంటే అన్ని రంగాల్లో ముందుండేటట్లు ప్రణాళికలు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవరం, కురుపాం ఎంపీడీవో జే.ఉమామహేశ్వరిలు ఆ.న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరోజు ముందుగానే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి పై ఇరువురు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ, యువతులు కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ పోస్టులను సంపాదించాలని కోరారు. చేతులు లేకపోయినా ఎంతో పట్టుదలతో చదువులోనూ, డ్రాయింగ్ లోను, డ్రైవింగ్ లోనూ, కరాటే లోనూ, వ్యక్తిత్వ ఉపన్యాసాలలోను మేటి అయిన విదేశీ వనిత జెస్సికా లాక్ ను గూర్చి వీడియో చూపించి, అన్ని అవయవాలు ఉన్న మనము ఇంకా ఎంత సాధించాలో అని విద్యార్థులకు ప్రబోధ చేశారు. నేటి సమాజంలో మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ప్రపంచంలో మహిళా శక్తి ఉంటేనే ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మహిళల ఆత్మగౌరవం మరియు సాధికారతను తెలియజేసే నాటికలు, డాన్సులను పలువురు విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం మహిళ అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామయ్య, ఐక్యూఎస్ కోఆర్డినేటర్ కల్పన, అధ్యాపకులు తులసి, శాంత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆదివాసీ మహిళా వేడుకలు.

**-ఆదివాసి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చిన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీ వాస్తవ.**





**గుమ్మలక్ష్మీపురం, మార్చి 7, (మేజర్ న్యూస్).**

మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో ముందుండాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాత్సవ అన్నారు.యస్.సొసైటీ ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురం మండలం, కొత్తవలస గ్రామంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మహిళా వేడుక కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసి మహిళలు విద్యతో పాటు ఆర్దికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. అందుకోసం స్థానికంగా లభ్యమయ్యే సహజ వనరులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధి కార్యక్రమా లకు కావల్సిన ప్రోత్సాహం అందిస్తుందన్నారు.మహిళలు మంచి పోషక ఆహారం తీసుకోవాలని, సాంప్రదాయ పంటలను మరల ప్రోత్సాహం చేయాలని కోరారు.ప్రభుత్వ పరంగా మహిళా అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారం అందించటం జరుగుతుందన్నారు. మహిళ స్వయం ఉపాధికి తగిన ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్దంగా ఏర్పాటు చేసిన యస్.సొసైటీ మరియు కొత్తవలస మహిళా సంఘాలను అభినందించారు. అనంతరం రెడ్ క్రాస్ ఛైర్మెన్ డాక్టర్.మంచుపల్లి శ్రీరాములు మాట్లాడుతూ, ఆదివాసీ మహిళలు విద్య పరంగా ముందుకు రావాలని, బాలిక విద్యను ప్రోత్సహించాలని అన్నారు. రెడ్ క్రాస్ తరపున ఎలాంటి సహాయం కోరిన చేస్తామని చెప్పారు. అనంతరం మహిళా సంఘాల నాయకులు ప్రాజెక్టు అధికారి శ్రీ వాత్సవ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, ఎంపీడీవో ఎస్. సాల్మన్ రాజ్ , భద్రగిరి ఐసిడిఎస్ సిడిపిఓ రాజ్యలక్ష్మి, కే వి కే మహిళా శాస్త్రవేత్తలు స్రవంతి, ఉమజ్యోతి , దుద్దుకల్లు సర్పంచ్ ఎన్. నీలవతి ,ఉపాధి హామీ అంబడ్స్ మెన్ సన్యాసి రాజు , వెలుగు ఏపీఎం రామకృష్ణ , గిరిజన సంఘం నాయకులు సింహాచలం , మాజీ సర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఖరీఫ్ ప్రణాళికలుపై శిక్షణ

**-జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంద కులు(డి.పి.యం) పి షణ్ముఖరాజు-కార్యక్రమం విజయవంతం కావాలంటే తగిన ప్రణాళికలు అవసరం-పాల్గొన్న ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, ఆర్ శ్రీనివాస్, తదితరులు...**






**గరుగుబిల్లి,మార్చి7,మేజర్ న్యూస్:**

ఏకార్యక్రమం అయినా విజయ వంతం కావాలంటే అందుకు తగిన ప్రణాళికలు తయారు చేయడంతో పాటు కృత నిశ్చయముతో అమలు చేయడం వలన ప్రయోజనం కలుగు తుందని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి షణ్ముఖరాజు వెల్లడించారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో సీతం పేట, భామిని ,కొమరాడ, గరుగు బిల్లి,మండలాలకు చెందిన 100 మంది ప్రకృతి వ్యవసాయ కార్య కర్తలకు 3రోజుల నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమమును శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఏకార్యక్రమం అయినా విజయవంతం కావాలంటే అందుకు తగిన ప్రణాళిక తయారు చేయడం, కృత నిశ్చయంతో అమలు చేయడం వలన ప్రయోజనం కలుగుతుంద న్నారు. వ్యవసాయ రంగ కార్యక్రమా లతో పాటు, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు నిర్వహించడం వలన రైతులు త్వరిత%శీ%గా అభివృద్ధి చెంద డం జరుగుతుందన్నారు. కార్య కర్తలు తమకు సంబంధించిన రైతు లు వివరాలు ఖరీఫ్ ప్రణాళిక తయా రీలో అన్ని రకాల అంశాలను , సమ గ్ర రూపంలో నమోదు చేయాలన్నా రు. సామాజిక వనరులు, ఆర్థిక వన రులు, భౌతిక వనరులు, ఉపాధి కలిగించే వనరులు మొదలగునవి సమ్మేళనం చేయడానికి జిల్లాలోని వ్యవసాయ శాఖ, డి.అర్. డి ఎ, ఉపాధి హామీ పథకం,చేరి కల్చర్, హార్టి కల్చర్, ఫిషరీస్, మొదలగు అన్ని శాఖల సమన్వయంతో కలిసి ఖరీఫ్ ప్రణాళిక తయారు చేసుకోవా లన్నారు.రైతు యొక్క అవసరాలను గుర్తించి,అవి ఆచరించేటట్లు ప్రణా ళికలు తయారు చేసి అమలు చేయ డం కీలక పాత్ర పోషించాలన్నారు. ఎంత విస్తీర్ణం, ఎన్ని రకాల పంటలు పండిస్తున్నారు, ఏడాది పొడవునా పంటలు పండించే విస్తీర్ణం మొదలగు వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయా లన్నారు. ప్రభుత్వం ప్రకృతి వ్యవ సాయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న వివరాలు తమ యొక్క గ్రామాలలో తక్షణమే ఆచరించాలని సూచించా రు. ప్రస్తుత పరిస్థితుల్లో విత్తనాలను బీజామృత మ్ తో విత్తన శుద్ధి చేసి, మట్టి, ఘన జీవామృతం,బూడిదతో కలిపి గుళికలుగా చేసి పొలంలో వేసినచో వర్షం పడిన వెంటనే తప్పని సరిగా అన్ని రకాల విత్తనాలు మొలకలు వస్తాయని, క్రిమి కీటకాలు నుండి గాని, ఎండ తీవ్రత వలన నష్టం కలగకుండా వుంటుందన్నారు. ఇలా ఆరు నెలలు వరకు భూమిపై ఉన్న నష్టం కలగదని,జిల్లాలోని 15 మండలాల్లో విత్తన గుళికలు తయా రు చేయడానికి ప్రణాళికలు వేసి ఆచరించేటట్లు కార్యకర్తలు అందు బాటులో వుండాలని తెలియజేశారు. విత్తన గుళికలు డెమో చేసి చూపిం చారు. ఈకార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ లు గొల్లు అన్నపూర్ణ, ఆర్ శ్రీను వాస్, సిహెచ్ శారద, ముసలయ్య, దేవీ ప్రసాద్ , నిర్మల, శ్రీరామ్, అంబోజీ , స్వామినాయుడు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



# చింతపల్లికి మసకబారుతున్న పర్యాటక శోభ





పూసపాటిరేగ, మార్చి 7, మేజర్ న్యూస్: మండలంలోని చింతపల్లి సాగర తీరం పర్యాటకుల మణిహారంగా ఒకప్పుడు కళకళలాడుతూ పర్యాటకులు కోనసీమ అందాలకు చిహ్నంగా వర్ణిస్తూ ఆస్వాదించేవారు. అటువంటి పర్యాటకతీరంగా ప్రసిద్ధి పొందిన చింతపల్లి సాగర తీరానికి సదుపాయాలు గగనంగా మారడంతో రోజు రోజుకి పర్యాటకల సంఖ్య తరిగిపోతుండడంతో పర్యాటకం కళ తప్పుతోంది. సాగర తీరానికి వచ్చే పర్యాటకులకు సరైన సదుపాయాలు గాని, రవాణా సౌకర్యాలు కరవడంతో చింతపల్లి సాగర్ తీరానికి వచ్చే పర్యాటకులు ముఖం చాటేస్తున్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. కోటి వ్యయంతో పర్యాటక లకు కావలసిన భవంతులు, డార్మెంటరీలు, భవంతుల చుట్టూ అందమైన రహదారులు, తాగునీటి సదుపాయాలకు సంబంధించిన మోటార్లు ఏర్పాటు చేసినప్పటికీ అవి ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు చేరాయి. వేసిన రహదారులు చుట్టూ ముళ్లపదలు పేరుకుపోయి భగవంతుల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. భవంతులు, డార్మెంటరీల వద్ద కనీసం సెక్యూరిటీ కూడా ఏర్పాటు చేయకపోవడంతో అందులో ఉన్న విలువైన అలంకార వస్తు సామాగ్రిని పరులు దోచుకుపోయారు. కోట్లాది రూపాయలు పెట్టి నిర్మించిన భవంతులను పర్యాటకశాఖ పట్టించుకోకపోవడంతో బూడిదలో పోసిన పన్నీరు గా మారింది. సాగర తీరానికి వచ్చే పర్యాటకులకు ఎటువంటి సదుపాయాలు కానరావడం లేదు. కొన్నేళ్ల కిందట లక్షలాదిమంది పర్యాటకులు వచ్చి సముద్ర తీరాన్ని, సమీపంలో ఉన్న చారిత్రక లైట్ హౌస్ ను తిలకించి రెండో కోనసీమగా ప్రసిద్ధి చెందిన తీర ప్రాంతంలో ఉన్న పచ్చని కొబ్బరి సీమను తిలకించి స్వేద తీరేవారు. అటువంటి ప్రకృతి అందాల సీమకు సదుపాయాలు కానరాకపోవడంతో పర్యాటకులు వచ్చేందుకు ముఖం చాటేస్తున్నారు.శ్రీకాకుళం, విజయనగరం జిల్లా నుంచి ఇక్కడికి వచ్చే పర్యాటకులు సదుపాయాలు లేవన్న నెపంతో పక్కనే ఉన్న భీమిలి సాగర తీరానికి పర్యాటకులు తరలిపోతున్నారు. దీనితో చింతపల్లి పర్యాటక శోభ కనుమరుగవు పోతుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పర్యాటకశాఖ చొరవ తీసుకొని చింతపల్లి సాగర తీరానికి పర్యాటకశాఖ పర్యాటక శోభ సంతరించే విధంగా ప్రత్యేక పర్యాటక కేంద్రంగా గుర్తించి పర్యాటక ప్యాకేజీ కింద నిధులు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు పర్యాటకులకు కోరుతున్నారు.

## ఎల్ ఎక్స్ 500డి ఎస్ యు వి బుకింగ్‌లు ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 7, మేజర్ న్యూస్: లెక్సస్ ఇండియా కొత్త లెక్సస్ ఎల్ ఎక్స్ 500డి ఎస్ యు వి కోసం బుకింగ్‌లు ప్రారంభమైనట్లు అధికారికంగా ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. లగ్జరీ, కేపబులిటీ, అల్టిమేట్ స్ట్రెంగ్త్ తో రీడిఫైన్ చేయబడిందని భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన ఎల్ ఎక్స్ 500డి రోడ్డుపై, వెలుపల రెండింటికీ అసమానమైన డ్రైవింగ్



అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిందని. శక్తి, పనితీరుతో నిర్దేశించని భూభాగాన్ని జయిస్తుందన్నారు. ఎల్ ఎక్స్ 500డి ట్విన్ టర్బో సిస్టమ్‌తో శక్తివంతమైన 3.3ఎల్ వి 6 డీజిల్ ఇంజిన్‌తో వస్తుందని. ఈ డిజైన్ ఫ్లాగ్‌షిప్ ఎస్ యు వి కి తగిన ఆఫ్-రోడ్ సామర్థ్యాన్ని అందిస్తూ కఠినమైన పరిస్థితులలో డ్రైవింగ్ చేయడానికి అనుమతిస్తుందని ఇక ఇందులో ఉన్నటువంటి ట్విన్ టర్బో సిస్టమ్ ద్వారా తక్కువ సమయంలోనే ఫుల్ యాక్సలరేషన్ ను అందిస్తుందని. అంతేకాకుండా, ల్యాడర్ ఫ్రేమ్ అధిక దృఢత్వం, తక్కువ బరువును గ్రహించడం ద్వారా స్థిరత్వాన్ని నిర్వహించడానికి దోహదం చేస్తుందని తద్వారా మెరుగైన ఆన్-రోడ్ పనితీరుకు దోహదం చేస్తుందన్నారు.శక్తివంతమైన స్టాన్స్, అత్యాధునిక డిజైన్, మెరుగైన భద్రతా ప్యాకేజీ లలో భాగంగా లెక్సస్ సేఫ్టీ సిస్టమ్ ప్లస్ 3.0, అధునాతన టెలిమాటిక్స్ ఫీచర్స్ కలిగిన లెక్సస్ కనెక్ట్ టెక్నాలజీ అని మెరుగైన సౌకర్యం కోసం సీట్ మసాజర్. కొత్త ఎయిర్ బ్లాడర్ ఆధారిత రిఫ్రెష్ సీటును కలిగి ఉందన్నారు. అర్బన్, ఓవర్ ట్రైల్ (న్యూ గ్రేడ్ ) రెండు గ్రేడ్‌లలో లభిస్తుందన్నారు.

## వ్యవస్థాపకత, డిజిటల్ రంగాల విస్తరణకు సమర్థ్ వర్క్‌షాప్

విశాఖ పట్నం, మార్చి 7, మేజర్ న్యూస్: వ్యవస్థాపకత, డిజిటల్ రంగాల విస్తరణకుభారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, చిన్న వ్యాపారాలు చేతివృత్తులవారికి తగిన సాధికారిత అందించటం పట్ల తన నిబద్ధతను మరింతగా వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని నరసరావుపేటలో ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ ఈ ప్రాంతంలోని మహిళా స్వయం సహాయక బృందాలు, వ్యవస్థాపకులు, మహిళా విద్యార్థులలో వ్యవస్థాపకత డిజిటల్ చేరికను పెంపొందించడానికి కీలక వేదికగా పనిచేయడం లక్ష్యంగా పెట్టుకుందనిఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పోరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ తెలిపారు. ఫ్లిప్‌కార్ట్ వర్క్‌షాప్‌లో మహిళా వ్యవస్థాపకులు, స్వయం సహాయక బృందాలు, విద్యార్థులు సహా 70 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు, వ్యాపార వృద్ధికి డిజిటల్ వాణిజ్యాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు. ఈ సెషన్‌లో మార్కెట్ అవకాశాలు, ఉత్పత్తి జాబితాలను మెరుగుపరచడం చేయడం, ఉత్పత్తి ఇమేజింగ్‌ను మెరుగుపరచడం మరియు గ్రామీణ వ్యవస్థాపకులు ఇ-కామర్స్ పర్యావరణ వ్యవస్థలో సజావుగా కలిసిపోవడానికి లాజిస్టిక్స్ మద్దతును క్రమబద్ధీకరించడంపై లోతైన చర్చలు జరిగాయి. ఫ్లిప్‌కార్ట్ యొక్క సమర్థ్ వర్క్‌షాప్ వంటి కార్యక్రమాలు ఈ ప్రాంతంలోని మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక బృందాలకు వారి వ్యాపారాలను డిజిటల్‌గా విస్తరించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు డిజిటల్ సాధనాలతో సన్నద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

సంతబొమ్మాళి, మార్చి 7, మేజర్ న్యూస్ : మండలంలో నౌపడ స్టేట్ బ్యాంకు ప్రాంగణంలో జెమ్స్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది . ఈ శిబిరాన్ని స్టేట్ బ్యాంక్ అకౌంటెంట్ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ ప్రసన్న సమక్షంలో 106 మందికి ఉచితంగా బీపీ, షుగర్ గుండె, కిడ్నీ, కీళ్లు, క్యాన్సర్, ఈ సి జీ , కంటి పరీక్షలు నిర్వహించారు .ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు జెమ్స్ హాస్పిటల్ రాగోలు కు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ వైద్య బృందం, సిబ్బంది శివప్రసాద్, లక్ష్మణరావు, విజయలక్ష్మి, పి.అను తో పాటు నౌపడ స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వం జాకరవలస గ్రామాన్ని గుర్తించాలి

అరకులోయ, మార్చి 7, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం జాకరవలస పివిటిజి గ్రామాన్ని గుర్తించి అభివృద్ధి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న జాకరవలస పివిటిజి గ్రామాన్ని రెవెన్యూ రికార్డు పరంగా గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ పాడేరులో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ను కలిసి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ విలేకరులతో మాట్లాడుతూ ఇంతవరకు జాకరవలస గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దశాబ్దాల కాలం నుంచి జాకరవలస గ్రామంలో 12 ఆదిమ జాతి గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అయితే ఈ గ్రామస్తులు నేటికీ అభివృద్ధి,సంక్షేమ ఫలాలకు నోచుకోలేదని ఆయన చెప్పారు.ప్రధానంగా ఈ గ్రామానికి రహదారి సౌకర్యం కొరవడడంతో గర్భిణీ స్త్రీలను డోలిమోతతో ఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.అంతేకాకుండా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం జన్మన్ పథకం కింద ఆదిమ జాతి గిరిజన కుటుంబాలకు మంజూరు చేసిన పక్కా గృహ నిర్మాణాలకు కూడా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు సదుపాయం



లేక గృహ నిర్మాణ సామాగ్రిని గ్రామానికి తరలించడానికి వీలుపడక పివిటిజీలు అవస్థలు పడుతున్నారని ఆయన వాపోయారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వ పాలకులు, అధికారులు ఆదిమ జాతి గిరిజన కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇకనైన రహదారి సౌకర్యం కల్పించడంతోపాటు గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పొద్దు. బాలదేవ్ కోరారు. ఈ కార్యక్రమంలో జాతరవలస గ్రామ పెద్దలు వంతల. బంగారురాజు,వంతల. ఆనందరావు,కిల్లో.మల్లేష్, కిల్లో.అనుపు తదితరులు పాల్గొన్నారు.

## రఘు, బివిఆరటిలదే గోకార్టింగ్ ఛాంపియన్ షిప్

టెక్కలి, మార్చి 7, మేజర్ న్యూస్ ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ఈనెల 4 నుండి 7వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి గోకార్టింగ్ సీజన్-2 పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరచి పెట్రోల్ విభాగంలో రఘు ఇంజినీరింగ్ కళాశాల విశాఖపట్నం ఓవరాల్ ఛాంపియన్ షిప్పు కైవశం చేసుకోగా, ఎలక్ట్రికల్ విభాగంలో బివిఆరటి ఇంజినీరింగ్ కళాశాల హైదరాబాదు మహిళా విద్యార్థులు ఛాంపియన్ షిప్పు సాధించారు.



తమిళనాడు సిమాట్స్ ఇంజి నీరింగ్ కళాశాల పెట్రోల్ విభాగంలో రెండవ స్థానం పొందగా ఎలక్ట్రికల్ విభాగంలో ఐతమ్ ఇంజి నీరింగ్ కళాశాల ద్వితీయ స్థానాన్ని సాధించారు. తెలంగాణా, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ తమిళనాడుల నుండి 16 గోకార్టింగ్ బృందాలు పాల్గొనగా ప్రతీ టీం ఏదో ఒక అంశంలో ప్రత్యేకతను చాటు కొని ప్రశంశాపత్రాన్ని కప్పును చేజిక్కించుకున్నారు. మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ డాక్టర్ డి. సంజీవరావు, టెక్కలి పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్ విజయ్కుమార్లు శుక్రవారం ఉదయం జరిగే ఆఖరి పోటీలను జెండా ఊపి ప్రారంభించగా సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో టెక్కలి ఆర్డీఒ ఎం. కృష్ణ మూర్తి ముఖ్యఅతిదిగా, హైదరాబాదు హెరీండైకంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ విక్రమ్ గౌరవ అతిదిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. నాలుగు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి గోకార్టింగ్ ఛాంపియన్ షిప్ సీజన్-2లో 600కు పైగా విద్యార్థులు పాల్గొని తమ సాంకేతిక భావాలను వ్యక్తం చేసుకున్నారు. కొత్త కొత్త ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలు, అన్న విషయాలను తెలుసుకున్నారు. కళాశాల కార్యదర్శి ఎల్. ఎల్.నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, గోకార్టింగ్ కన్వీనర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు కో-కన్వీనర్లు డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, ఈసీఈ హెచ్చడి డాక్టర్ వి.అశోకుమార్, సిఎస్ఈ హెచ్చడి డాక్టర్ వై. రమేష్, డీన్లు, హెచ్డిలు, ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘువీర్ దొంతి కురిటి, విద్యార్ది కన్వీనర్లు పి.ఉదయ్ కుమార్, బి.సాయి సాకేత్లు పాల్గొన్నారు.

## లోను తీసుకున్న ప్రతి ఒక్కరు తిరిగి చెల్లించాలి

### - జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, మార్చి 7(మేజర్ న్యూస్): బ్యాంకు లోన్లు తీసుకున్న ప్రతి ఒక్కరు వాటిని తిరిగి చెల్లించాలని, లేనియెడల వారిపై సివిల్ కేసులు నమోదు చేయటంతోపాటు అధిక వడ్డీతో కట్టవలసి ఉంటుందని, కనుక సమయం ప్రకారము బ్యాంకుల్లో లోన్ తీసుకున్న వారందరూ సమయానికి తిరిగి చెల్లించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. అమె స్థానిక స్టేట్‌బ్యాంకులో రాగోల్ జేమ్స్ అసుపత్రివారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని అమె ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమన్నారు. మహిళలందరూ కూడా సమాజానికి మూలస్థానమని, మహిళలు అటు కుటుంబంలోనూ ఇటు సమాజంలో కూడా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని పురుషులతో సమానంగానూ మరియు ఉన్నతంగా కూడా వారి సేవలను బాధ్యతలను నిర్వహిస్తున్నారని అటువంటి మహిళలకు అమె అభినందనలు తెలియజేశారు. అనంతరం అమె రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లఖినేని శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ, బ్యాంకు సిబ్బంది, జేమ్స్ హాస్పిటల్ వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## సంతబొమ్మాళి లో హనుమాన్ ఉత్సవాలు



సంతబొమ్మాళి,మార్చి 7,మేజర్ న్యూస్ : మండల కేంద్రం సంతబొమ్మాళి లో వెలసిన శ్రీ పంచముఖాంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నుంచి మూడు రోజులు పాటు ఉత్సవాలు జరగనున్నాయి. కీర్తి శేషులు పప్పు భుజంగరావు ఆలయం నిర్మించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అత్యంత వైభావంగా వార్షికోత్సవం ఏర్పాట్లు చేస్తున్నట్టు గురు స్వామి పప్పు రాజు తెలిపారు. గ్రామ ప్రజలు సహకారం తో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు లలో స్వామి వారి తిరువీధి తో ఆరంభమై వేదంపండితులు తో నాగవల్లి సహస్ర పత్రార్చన, మహా రుద్ర బిల్వార్చన,సింధూర పూజ కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ ఉత్సవాలు సందర్భంగా చిత్రలేఖనం పోటీలు తో పాటు పుర వీధులలో కోలాటం నృత్య ప్రదర్శన లు నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. చివరి రోజు న మంగళవారం మహా చండీ హెూమం,మహా అన్న సమారాధన, పలు సంస్కృతి క కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



సంతబొమ్మాళి, మార్చి 7,మేజర్ న్యూస్ : జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దండుగోపాలపురము పాఠశాల పూర్వ విద్యార్థి ఆరంగి శరత్ కుమార్ పదో తరగతి విద్యార్థుల కు శుక్రవారం పరీక్ష సామాగ్రి ని పంపిణి చేశారు.శరత్ కుమార్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆరంగి వసంత రావు కుమారుడు ప్రస్తుతం ఒక సాఫ్ట్ వెర్ కంపినీ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. ఈపాఠశాల నుంచి ఈ ఏడాది 72మంది పదో తరగతి పరీక్షలు రాస్తుండగా వారికీ అవసరం ఉన్న రైటింగ్ పాడ్, స్కెలు పెన్నలు, పెన్సిల్ మొదలుగు సుమారు రూ.8వేలు వస్తువులు హెచ్ ఎం కోత చైతన్య చేతులు మీదుగా విద్యార్థులు కు అందించారు. ఈ కార్యక్రమం లో బెండి అరుణ్ కుమార్, పొందల సురేష్, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, రాము, ఉమ, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్,విజయలక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు, దయాసాగర్ పాల్గొన్నారు.

## వైద్యాధికారిణి పావనికి ఘన సన్మానం

అరకులోయ, మార్చి 7, మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య విధాన పరిషత్ అరకులోయ ఏరియా ఆసుపత్రి జనరల్ మెడిసిన్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎపి. పావనికు ఘనంగా శుక్రవారం సన్మానించారు.అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్,జాతీయ సేవా పథకం, విశాఖపట్నం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారిణితోపాటు కళాశాల మహిళా అధ్యాపక బృందాన్ని కూడా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్,వైస్ ప్రిన్సిపాల్ కె.పుష్ప రాజు,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ పి.సుందరీరాణి,ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కొండబాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు,వై.విజయలక్ష్మి,ఎం.అనిత కుమారి ప్రసంగించారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె.అంబిక,కె.భవాని, లచ్చన్న, పీడీ ఎస్.అప్పారావు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐటీడీఏకు కృషి చెయ్యండంటూ ఎమ్మెల్యేకు వినతి

మెలియాపుట్టి. మార్చి 7. మేజర్ న్యూస్ : మెలియాపుట్టి మండల కేంద్రం లో ఐటీడీఏ ఏర్పాటుకు మరింత కృషి చేయాలని మెలియాపుట్టి మండల గిరిజన నాయకులు బైరసింగి లక్ష్మీనారాయణ, ఆర్ గణపతిరావు కోరారు. మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు కోసం అసెంబ్లీలో గళమెత్తిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు విజయవాడలో శుక్రవారం వారు శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఐటీడీఏ ఏర్పాటు ఆవశ్యకతను సీఎం చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వివరించి ఐటీడీఏ తీసుకురావాలని కోరారు. గిరిజన నాయకులు పాల్గొన్నారు.



## పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించండి





మెలియాపుట్టి. మార్చ్ .07.మేజర్ న్యూస్ పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని మెలియాపుట్టి మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి కోరారు. శుక్రవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు పరీక్ష అట్టలతో పాటు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపు మేరకు విద్యార్థులకు పరీక్షా కిట్లను అందించామని అన్నారు.విద్యార్థుల బంగారు భవితకు పదో తరగతి పునాది వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యు.గణపతి రావు, ఎస్ఎంసి చైర్మన్ బూరాగాన చిన్నబాబు, వైస్ చైర్మన్ అలచంద్ర స్వప్న, కమిటీ సభ్యులు సుమలత,మండల జనసేన నాయకులు పట్నాన ఈశ్వర్ రెడ్డి,గాలి రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# గ్రామాల్లో దాహం కేకలు

### ఇంకిపోతున్న నీటి నిల్వలు - అధికారులు చర్యలు శూన్యం

కోటబొమ్మాళి, మార్చి 7(మేజర్ న్యూస్): రోజురోజుకు ఎండలు ముదురుతున్నాయి... దాహం కేకలు ఎక్కువవుతున్నాయి. నీటి బొట్టు మొహం చాటేస్తోంది. తాగేందుకు దొరకనని దోబూచులాడుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే వస్తున్న ఏప్రిల్,మే నెలలే కీలకం, ఎండల నుంచి ఎలా తప్పుకోవాలో...ప్రతి రోజూ నీటి కోసం ఎలా పోరాడాలోనని ప్రజలు భయం వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులతో బోరుబావుల్లో నీరు అడుగంటిపోవడం, తాగునీటి పథకాలు పూర్తి స్థాయిలో దాహార్తి తీర్చకపోవడంతో పల్లెలకు నీటి కష్టాలు తప్పడంలేదు. గుక్కెడు తాగునీటి కోసం వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరది. ఏ పల్లెలో చూసినా ప్రజలు తాగునీటికి కటకటలాడుతున్నారు. వేసవి ఆరంభం నుంచే గ్రామాలలో తాగునీటి ఎద్దడి నెలకొంది. మండలంలోని యలమంచిలి, తర్లిపేట, చీపుర్లపాడు, దుర్గంపేట, కురుడు, దంత, పాకివలస, సౌడాం, నీలంపేట, పట్టుపురం, కస్తూరిపాడు, శ్రీ జగన్నాధపురం, కన్నేవలస, లఖందిడ్డి, కొత్తపేట, కోటబొమ్మాళి, తదితర గ్రామాల్లో సమస్య చాలా తీవ్రంగా ఉంది. జలజీవన్,కొన్ని తాగునీటి పథకం ద్వారా గ్రామీణుల దాహార్తి తీరుస్తామని పాలకులు ప్రకటించిన ఏడాది కూడా ఆచరణకు నోచుకోలేదు. వ్యవసాయ బోరుబావిలో వస్తున్న నీటిని సాగుచేసిన పంటకు కాదని ప్రజలకు తాగునీటి అవసరాలకు వాడుతున్నారు. మే నెలలో ఎలాంటి దుర్భర పరిస్థితులు చవిచూడాల్సి వస్తుందోనని ప్రజలు కలత చెందుతున్నారు. 350 అడుగులు దాకా బోరుబావులను తవ్వినా నీరు పడటం లేదు. గతంలో బోరుబావుల కోసం వెచ్చించిన బిల్లులు కూడా మంజూరు కాలేదని ఆయా గ్రామాల సర్పంచుల వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మేల్కొని తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

